# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 36 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 31 - జనవరి- 2025

## గన్‌మ్యాన్ లేకుండానే ప్రజల వద్దకు ఎమ్మెల్యే..



- "ప్రజలారా ప్రశ్నించండి... మీరు ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందంటూ"
- " నన్ను ఎన్నుకున్న మీకు నాకు మధ్య.. మధ్యవర్తులు ఉండరు" అని ఎమ్మెల్యే స్పష్టం
- అనేక ప్రాంతాల్లో తిరిగిన తనకు అలాంటిదేం లేదని ప్రజలు నేరుగా చెప్పారని

కృష్ణా, జనవరి 30: ఎమ్మెల్యే అంటేనే ఆయన చుట్టూ గన్‌మెన్‌లు, వ్యక్తిగత సిబ్బంది, కార్యకర్తలు ఉంటారు. ఎక్కడికి వెళ్లిన ఆయన వెంట భద్రతా సిబ్బంది ఖచ్చితంగా ఉంటారు. ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు చేసినా, మిగతా..2లో

## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

- హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం
- అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక



జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు

## కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడింది : ఎమ్మెల్సీ కవిత

కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు.


గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు.

రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది.




నిజామాబాద్ : కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్దం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని

## ఇంద్రకీలాద్రిపై నయా దందా..



విజయవాడ, జనవరి 30: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంపై మరోసారి దళారుల కన్నుపడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు దళారులు. గతంలో వీల్ చైర్లలో, నడవలేని స్థితిలో ఉన్నవారిని, వృద్ధులు, వికలాంగులను బురిడీ కొట్టించి మరీ డబ్బులు వసూలు చేసిన దళారులు తాజాగా కొత్తరకం దందాకు తెరలేపారు. వీరి టార్గెట్ వీఐపీలే. వారికి అమ్మవారి దర్శనం కల్పిస్తామని మాయ మాటలు చెప్పి వారి నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.


## మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం



- ప్రయాగ్‌రాజ్ సెక్టార్ 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద మంటలు
- కాలిపోయిన 15 గుడారాలు
- ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదన్న అధికారులు

ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మరోసారి అపశృతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్

## హెలికాప్టర్‌ను ఢీకొట్టిన విమానం.. 18 మంది మృతి



అమెరికాలోని వాషింగ్టన్ లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. 64 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ విమానం.. మిలిటరీ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో రెండూ పక్కనే ఉన్న పోటోమాటిక్ నదిలో కూలిపోయాయి. ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ 18 మృతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు

## జగన్ మళ్లీ సీఎం అవుతారు... టీడీపీ కార్యకర్తల తాట తీస్తాం: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



- వైసీపీ నేతలు, కార్యకర్తలను ప్రభుత్వం వేధిస్తోందన్న పెద్దిరెడ్డి
- వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కార్యకర్తల భరతం పడతామని హెచ్చరిక
- వైసీపీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదన్న పెద్దిరెడ్డి

టీడీపీ కార్యకర్తలను బెదిరిస్తూ మాజీ మంత్రి, వైసీపీ నేత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని, జగన్ మళ్లీ సీఎం అవుతారని, అప్పుడు టీడీపీ కార్యకర్తల తాట తీస్తామని హెచ్చరించారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తోందని అన్నారు. మిగతా..2లో

## 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

- ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్
- ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య
- మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు
- దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు



వివరాలు 2లో..

అమరావతి: 'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు..



- పునరుద్ధరణకే ప్రాధాన్యం : కేంద్ర మంత్రి కుమారస్వామి
- ప్లాంట్‌ను పునరుద్ధరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.
- జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు మిగతా..2లో

## కేజ్రీవాల్ ఇరికించాలనుకొని.. ఇరుక్కుపోయారా?



- ఢిల్లీ అధికార పీఠాన్ని అందుకోవాలని వ్యూహాత్మకంగా అడుగులు
- యమునా నదిలో హరియాణ ప్రభుత్వం విషం కలుపుతోందంటూ ఆరోపణలు

న్యూఢిల్లీ, జనవరి30: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మరికొద్ది రోజుల్లో జరగనుంది. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తోంది. ఇక బీజేపీ మాత్రం ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్ పాలనకు గండికొట్టి.. ఢిల్లీ అధికార పీఠాన్ని అందుకోవాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దీంతో ఈ రెండు పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. అలాంటి వేళ.. మిగతా..2లో

## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు: అతిషి ఆరోపణ

- ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసిన అతిషి
- బీజేపీ చేసిన తప్పులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శ
- అతిషి ఆరోపణలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం
- ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం



ఢిల్లీలోని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు వచ్చారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో సోదాల కోసం పోలీసులు రావడం ఆమ్ ఆద్మీ పార్టీ విమర్శలకు దారితీసింది. ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చేస్తున్న తప్పులను, ఆ పార్టీ నేతలను మాత్రం పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు పట్టపగలు డబ్బు, పాదరక్షలు వంటి వస్తువులు పంచుతూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నా పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటిపైకి మాత్రం సోదాల కోసం రావడం దారుణమని అన్నారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదని స్పష్టం చేసింది. మిగతా..2లో

## బీజేపీ అభ్యర్థి పాదాలకు నమస్కరించిన ప్రధాని మోదీ...

- బహిరంగ సభలో బీజేపీ అభ్యర్థి రవిందర్ సింగ్ నేగి పాదాలకు మోదీ నమస్కారం
- రవిందర్ సింగ్ నేగి పాదాలకు మూడుసార్లు నమస్కరించిన ప్రధాని
- ప్రస్తుతం పట్‌పర్‌గంజ్‌లోని వినోద్ నగర్ నుంచి కార్పొరేటర్‌గా ఉన్న నేగి



ఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ అభ్యర్థి పాదాలకు నమస్కరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. నిన్న ఢిల్లీలో బీజేపీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీతో సహా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వేదికపై ఉన్న ప్రధాన మంత్రి మోదీ వద్దకు పార్టీ అభ్యర్థి రవీందర్ సింగ్ నేగి వచ్చి, ప్రధాని పాదాలకు నమస్కారం చేశారు. వెంటనే ప్రధాని మోదీ అతడిని అడ్డుకుని, రవీందర్ పాదాలకు మూడుసార్లు నమస్కరించారు. రవీందర్ సింగ్ నేగి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా ఉన్నారు. పట్‌పర్‌గంజ్‌లోని మిగతా..2లో

# ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు: అతిషి ఆరోపణ

ఈ అంశంపై రిటర్నింగ్ అధికారి ఓపీ పాండే మాట్లాడుతూ, అక్కడ నగదు పంపిణీ అందిందని తెలిపారు. దీంతో, తాము అక్కడకు వెళ్లి విచారణ చేసి వెనక్కి వచ్చామని తెలిపారు. సీవిజిల్ యాప్ ద్వారా తమకు ఫిర్యాదు అందిందని వెల్లడించారు.

# మహాకుంభమేళాలో అగ్నిప్రమాదం

22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 గుడారాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. దాదాపు పదిరోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలి భారీగా మంటలు చెలరేగిన ఘటనలో 18 టెంట్లు కాలిపోయాయి. అంతేకాకుండా, నిన్న జరిగిన తొక్కిసలాటలో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు.

# హెలికాప్టర్‌ను ఢీకొట్టిన విమానం.. 18 మంది మృతి

తెలిపారు. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బందితో కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. బుధవారం రాత్రి 8.30 గంటల సమయంలో రోనాల్డ్ రీగన్ ఎయిర్‌పోర్టు లో దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. దీంతో భారీ శబ్ధంతో అవి రెండూ నదిలో కుప్పకూలాయి. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆ విమానాన్ని పీఎస్ఏ నిర్వహిస్తున్నది. సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రయాణికుల కోసం నదిలో గాలిస్తున్నారు. కాగా, ఈ ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. విమానాల రాకపోకలు నిలిపివేశారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడింది : ఎమ్మెల్సీ కవిత

కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# బీజేపీ అభ్యర్థి పాదాలకు నమస్కరించిన ప్రధాని మోదీ...

వినోద్ నగర్‌కు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2020 మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాపై పోటీ చేసి, కేవలం 2 శాతం ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిపై 2 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు.

# జగన్ మళ్లీ సీఎం అవుతారు... టీడీపీ కార్యకర్తల తాట తీస్తాం: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సోషల్ మీడియా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. గ్రామ స్థాయిలో కూడా వైసీపీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కార్యకర్తల భరతం పడతామని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలపై చేసిన దాడులకు కచ్చితంగా ప్రతిదాడులు ఉంటాయని చెప్పారు. తమ తడాఖా ఏందో రుచి చూపిస్తామని అన్నారు. ఇకపై ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని జగన్ చెప్పారని... ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు.

# హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతోం దన్నారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగ దొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు

### మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలు సవరించాలని నిర్ణయం


### గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సవరణలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

### రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను సవరించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువల పెంపు లేదా తగ్గింపునకు అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొన్ని చోట్ల రద్దీ నెలకొంది. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. అయితే గత వైసీపీ ప్రభుత్వం విలువలను భారీగా పెంచిందని భావించిన ఏపీ ప్రభుత్వం, వీటిని సవరించాలని నిర్ణయించింది.

# గన్‌మ్యాన్ లేకుండానే ప్రజల వద్దకు ఎమ్మెల్యే..

ప్రజలను కలిసినా మీడియాలో వచ్చేస్తుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఎమ్మెల్యే మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తించారు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ప్రజల వద్దకు వెళ్లారు ఎమ్మెల్యే. బైక్‌పై వీధుల్లో తిరుగూతూ ప్రజలతో ముచ్చటించారు. ద్విచక్రవాహనంపై తిరుగుతున్న ఎమ్మెల్యేను వీడియో తీసిన కొందరు వాహనదారులు దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే.. బైక్‌పై తిరుగుతూ ఆయన చేసిన పనులేంటో ఇప్పుడు చూద్దాం. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "ప్రజలారా ప్రశ్నించండి... మీరు ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందంటూ" ద్విచక్ర వాహనంపై గుడివాడ వీధుల్లో తిరిగారు ఎమ్మెల్యే. గన్ మ్యాన్, వ్యక్తిగత సిబ్బంది లేకుండానే రాము పర్యటించారు. రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు, దుకాణదారులు, టీ స్టాల్స్, హొటళ్లకు వెళుతూ ప్రజలతో మాట్లాడారు. రాము వెంట ఆఖరికి మీడియాను గాని అధికారులను కానీ ఎవరిని రానివ్వకుండా ప్రత్యక్షంగా ప్రజల వద్దకు వెళ్లి వాళ్లతో ముచ్చటించారు.. " నన్ను ఎన్నుకున్న మీకు నాకు మధ్య.. మధ్యవర్తులు ఉండరు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడేందుకే వెళుతున్నా అంటూ మీడియాకు తెలియజేశారు. తాను అడిగిన ప్రశ్నలకు ప్రజలు సంతృప్తికరమైన సమాధానాలు ఇస్తున్నారన్నారు. గుడివాడలో కొన్ని వర్గాల నుంచి టీడీపీకి చెందినవారు డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారంపై ప్రజలను నేరుగా ప్రశ్నించినట్లు తెలిపారు. అనేక ప్రాంతాల్లో తిరిగిన తనకు అలాంటిదేం లేదని ప్రజలు నేరుగా చెప్పారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



# మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి



ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే 'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు.

### ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

### మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 'మన మిత్ర' ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికీ అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కె. దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ ఇరికించాలనుకొని.. ఇరుక్కుపోయారా?

మొదటి పేజి తరువాయి



ఈ ఇరు పార్టీల మధ్య యమునా నది అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గత ఎన్నికల వేళ.. తమ పార్టీ అధికారంలోకి వస్తే యమునా నదిని క్లీన్ చేస్తామంటూ ఢిల్లీ నగర ప్రజలకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టమైన హామీ ఇచ్చారు. అలా అధికారంలోకి వచ్చిన ఆయన.. ఆ తర్వాత ఆ హామీని మరిచిపోయారు. అయితే మళ్లీ ఎన్నికల నగారా మోగడంతో గతంలో ఇచ్చిన ఈ హామీ మళ్లీ ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌కు గుర్తుకు వచ్చింది. దీంతో ఆ హామీని మళ్లీ ఆయనే తెరపైకి తీసుకు వచ్చారు. దీనిని రాజకీయ లబ్ది కోసం వాడుకుని ఎన్నికల్లో గెలవాలని ఆయన ఆశించారు. అందులోభాగంగా బీజేపీని ఇరుకున పెట్టాలనుకున్నారు. కానీ ఆయన ఇరుకున పడిపోయారనే ఆ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో వైరల్ అవుతోంది.

### ఇంతకీ ఏం జరిగిందంటే..?

హరియాణా నుంచి ఢిల్లీ మీదుగా యమునా నది ప్రవహిస్తోందన్నారు. దీంతో హరియాణ పరిశ్రమల్లోని వ్యర్థాలను యమనా నదిలో కలుపుతోన్నారంటూ కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించారు.

### సీఎం అతిషి కీలక ఆరోపణలు

ఇది పక్కా వాస్తవమంటూ ఢిల్లీ సీఎం అతిషి స్పష్టం చేశారు. అంతేకాదు..ఈ నీటిలో అమ్మోనియా శాతం అధికంగా ఉందన్నారు. ఈ నీటిని శుద్ధి చేయడం చాలా కష్టతరమని ఆమె పేర్కొన్నారు. నీటిలో అమ్మోనియా స్థాయి 1 పీపీఎమ్ వరకు ఉంటే.. ఢిల్లీ జల్ బోర్డు శుభ్రం చేయగలదన్నారు. కానీ ఆ నీటిలో 700 శాతం మేర అమ్మోనియా ఉందని.. ఈ నీటిని శుభ్రం చేయడం కష్ట సాధ్యమని సీఎం అతిషి వివరించారు. ఈ నేపథ్యంలో ఈ నీటిని ప్రజలకు సరఫరా చేస్తే.. వారి ప్రాణాలకు ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

### కేజ్రీవాల్ మరో అడుగు ముందుకేసి..

మరోవైపు కేజ్రీవాల్ ఒక అడుగు ముందుకు వేసి.. యమునా నదిలో హరియాణ ప్రభుత్వం విషం కలుపుతోందంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ నీరు తాగితే ఢిల్లీ ప్రజలు చాలా మంది చనిపోతారన్నారు. ఈ నీటిని శుద్ధి చేయలేని విధంగా యుమునను సదరు ప్రభుత్వం విషపూరితం చేసిందంటూ ఆరోపణలు గుప్పించారు.

### ఖండించిన బీజేపీ.. హర్యానా సీఎం మండిపాటు..

ఈ ఆరోపణలపై హర్యానాలోని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ సైతం స్పందించారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ చేసిన ఈ తరహా ఆరోపణలను ఖండించారు. తమ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పరిశ్రమల వ్యర్థాలను యమునా నదిలోకి వదులుతోందంటూ ఆప్ చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. వాస్తవానికి విరుద్ధంగా ఆరోపణలు గుప్పించడం కేజ్రీవాల్ నైజమంటూ హరియాణ సీఎం నాయబ్ సింగ్ సైనీ నిప్పులు చెరిగారు. ఈ తరహా ఆరోపణలు గుప్పించిన కేజ్రీవాల్.. హర్యానా ప్రజలతోపాటు ఢిల్లీ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పకుంటే మాత్రం అరవింద్ కేజ్రీవాల్‌పై పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. దీంతో ఆప్, బీజేపీల మధ్య మాటల యుద్ధం వాడి వేడిగా సాగుతోంది.

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా..

ఇక ఢిల్లీ పీఠం సొంతం చేసుకొనేందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఆ పార్టీలోని పలువురు కీలక అగ్రనేతలు సైతం ఎన్నికల ప్రచారాన్ని ప్రజల మధ్యకు వెళ్లి తమదైన శైలీలో నిర్వహిస్తున్నారు. మరోవైపు 2013 నుంచి వరుసగా ఢిల్లీ పీఠాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకొంటుంది. అలాంటిది ఈ సారి ఎలాగైనా బీజేపీ వశం కావాలనే లక్ష్యంతో కమలనాథులు దూసుకు వెళ్తున్నారు.

### ఎవరికి వారే విడి విడిగా..

70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. దీంతో ఢిల్లీ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది. ఇక ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ పార్టీ, ఆప్‌లు వేర్వేరుగా పోటీ చేస్తున్నాయి.

### ఆప్‌కు మద్దతుగా..

మరోవైపు ఈ కూటమిలో భాగస్వామ్య పక్షమైన సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష యాదవ్‌తోపాటు ఆ పార్టీ ఎంపీలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇక ఇదే కూటమిలో మరో భాగస్వామ్య పక్షమైన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ప్రముఖ నటుడు శతృఘ్నసిన్హా సైతం ఆప్‌కు మద్దతుగా ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు..

మొదటి పేజి తరువాయి



అమరావతి, : విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరుగదని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి కుమారస్వామి మరోసారి స్పష్టం చేశారు. ప్లాంట్‌ను పునరుద్దరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఇటీవల కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా విశాఖకు వచ్చిన మంత్రి కుమారస్వామితో పాటు మరో మంత్రి శ్రీనివాస వర్మకు ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్ధ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు. 2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసామన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్దరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

### రూ. 11,440 కోట్లు ప్యాకేజీ..

మొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్ధవంతంగా పనిచేయడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శించామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై నయా దందా..

మొదటి పేజి తరువాయి

ఈ నయా దందాను ఆలయ అధికారులకు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వీఐపీల వద్ద నుంచి అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. అంతే కాకుండా ఆలయంలోని కొందరు సిబ్బంది ఈ దళారులకు సహకరిస్తున్నట్లుగా వెలుగులోకి వచ్చింది. కనకదుర్గమ్మ కొలువై ఉన్న పుణ్యక్షేత్రంలో మరోసారి దళారుల దందా బయటపడింది. దేవస్థానంతో సంబంధం లేని ఓ వ్యక్తి.. భక్తుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆలయ సిబ్బంది గుర్తించారు. డిప్యూటీ శ్రీనివాస్ అనే దేవస్థానానికి సంబంధం లేని వ్యక్తి భక్తుల వద్ద డబ్బులు వసూలు చేస్తూ ఆలయ అధికారుల కంట పడ్డాడు. కనకదుర్గ నగర్ దర్గా వద్ద కాపుకాసి కారులో దిగిన భక్తులను టార్గెట్ చేసి భక్తుల దగ్గర దర్శనం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో డిప్యూటీ శ్రీనివాస్ దందా తెలుసుకున్న దేవస్థానం అధికారులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

### ఏపీలో భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్.. అత్యధికం ఎక్కడంటే

దేవస్థానానికి సంబంధం లేని ఈ వ్యక్తికి దేవస్థానం సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ సపోర్టు చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. వీఐపీ దర్శనాల కోసం సిబ్బందితో కలిసి శ్రీనివాస్ వసూళ్లకు పాల్పడినట్లు బయటపడింది. దుర్గమ్మ దర్శనం కోసం ఒక్కొక్కరి నుంచి దళారులు రూ.500 వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వెంటనే కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు డిప్యూటీ శ్రీనివాస్ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అలాగే శ్రీనివాస్‌కు మద్దతుగా నిలిచిన ఆలయ సిబ్బంది ఎవరనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయిస్తాం...

### జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



వేంపల్లి :వేంపల్లి లో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం పనులకు నిధులు కేటాయించినందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు బుధవారం ఆయన వేంపల్లి లోని రోడ్ల పరిస్థితిని టిడిపి పులివెందుల ఇంచార్జ్ తో మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు రోడ్ల పనులు నిలిచిపోవడంతో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము వల్ల దుకాణాల్లో ఉండలేకపోతున్నామని అనారోగ్య వారిని పడుతున్నారని పనులు నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించాలని బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కలెక్టర్ ను కోరారు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు గండి రోడ్డుకు చెందిన టెండర్లు కూడా పిలవడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు అలాగే రోడ్డుకు చెందిన పాత కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, టిడిపి మండల పరిశీలకు రఘునాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామ ముని రెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, డక్కా రమేష్ ,మహమ్మద్, ఇనయతుల్ల, రజనీకాంత్ రెడ్డి, వేమకుమార్ ,వీరభద్ర, మడక శ్రీనివాసులు, శివ ,డాక్టర్ కరిముల్లా, శేషారెడ్డి, కొండయ్య, భాస్కర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు

## చిరు ఉద్యోగులను భయబ్రాంతులకు గురిచేయడం తగదు

### స్థానిక రాజకీయ నాయకుల మాటలు విని కడుపు కొట్టొద్దు ఏఐటీయూసి



వేంపల్లి :గత ప్రభుత్వంలో నియమితులయ్యారన్న సాకుతో అంగన్వాడి చిరుద్యోగులను స్థానిక రాజకీయ నాయకుల మాటలు విని మానుకోవాలని నోటీసులతో భయపెట్టే విధానాలకు స్వస్తి పలకాలని బుధవారం వేంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడీపీవో సునీత గారికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్. మంజుల, ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా, జిల్లా నాయకులు రామాంజనేయులు, అంగన్వాడీ వర్కర్ యూనియన్ నాయకురాలు భవానమ్మ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుద్యోగులు అయినా అంగన్వాడి కార్యకర్తల పైన స్థానిక అధికార పార్టీ నాయకులు మాటలు విని ఉపాధి అవకాశాలను తొలగించాలనే విధానాలు సరైనది కాదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం ఉంటే వారి అనుకూలంగా ఉన్న నియమించుకోవాలనే ఆలోచనతో స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు ఐసిడిఎస్ వేంపల్లి ప్రాజెక్టు పరిధిలోని చక్రాయపేట మండలం చిలేకం పల్లి పంచాయతీ నారపు రెడ్డి గారి పల్లె పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రంలోని సహాయకురాలును ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారని తొలగించాలని భావిస్తున్నారని చిరుద్యోగులను బెదరించడం, బలవంతాన అధికారులతో నోటీసులు ఇచ్చి తొలగిస్తామనే విధానాలకు స్వస్తి పలకాలని లేకపోతే జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని విజ్ఞప్తి చేశారు.

## టిడిపితోనే బిసిలకు సాధికారిత వచ్చిందని చెప్పడం అపద్ధం

### పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె : టిడిపితోనే రాష్ట్రం లో బిసిలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక సాధికారిత వచ్చిందని కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడుతో పాటు టిడిపి నాయకులు వ్యాఖ్యానించడంలో వాస్తవం లేదని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిసిలకు రాష్ట్రంలో సాధికారిత కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 1970 జూలై 23న జీవో 1793 ద్వారా బిసిలకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని చెప్పారు. అప్పటికి టిడిపి, బిజెపి, వైకాపా, జనసేన పార్టీలు పుట్టనే లేదన్నారు. ఈ జీవో వల్ల లక్షలాది మంది బిసిలు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారని చెప్పారు. 1987లో ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బిసి లకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించింది వాస్తవం అన్నారు. కాని 1993లో కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిందని చెప్పారు. దీనివలన లక్షలాది మంది బిసిలు సర్పంచులుగా, మండల పరిషత్ అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లుగా, మున్సిపల్ చైర్మన్లుగా, మేయర్లుగా ఎన్నికయ్యారని చెప్పారు. 2008కి ముందు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్ పథకం వుండేదని చెప్పారు. కాని రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీలతో పాటు బిసి లకు కూడా ఫీజ్ రీయబ్బర్ మెంట్, స్కాలర్షిప్ పథకాలు ప్రవేశ పెట్టిందని చెప్పారు. బిసిల ఆరాధ్య దైవం జ్యోతి రావు పూలే జయంతిని, వర్ధంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాబట్టి ఏ విధంగా చూసినా బిసిలకు సాధికారిత కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.

## మురికి నీరు ఏరులై పారుతున్నది....



కనేకల్ : అనంతపురం జిల్లా కనేకల్ మండలము మాల్యం గ్రామం నందు ఫిబ్రవరి నెల 3,4,5 తేదీ వరకు శ్రీ సుంకులమ్మ దేవాలయం ఉత్సవాలు జరుగును. 4వ తేదీన శ్రీ సుంకులమ్మ రథోత్సవం పురవీధుల గుండా రథోత్సవం కార్యక్రమం జరుగును. అయితే ఈ గ్రామం నందు పురవీధుల గుండా మురికి నీరు ఏరులై పారుతున్నది. కావున పంచాయతీ కార్యదర్శి శానిటేషన్ వారు మరియు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడం అయినది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరడమైనది. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్ హనుమంతు సార్ వినతి పత్రం సమర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కే తిప్పేస్వామి మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి జిల్లా కార్యదర్శి విజయకుమార్ బిజెపి కార్యవర్గ సభ్యులు కే చిక్కన్న బజరంగదళ్ మండల అధ్యక్షుడు రమేష్ క్రాంతి కుమార్ యాదవ్ సంతోష్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు కురుబ వంద్ర తదితరులు పాల్గొన్నారు


## బ్రహ్మసముద్రం నుండి చేలగురికి ఎర్రితాత స్వామి సన్నిదానికి పాదయాత్ర 40 మంది స్వాములు



కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 29:** కనేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామం నుండి అమావాస్య సందర్భంగా పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురుస్వామి గోవింద స్వామి వెంకటేష్ స్వామి తుంబిగనూరు విజయ స్వామి సంతోష్ వన్నూరు స్వామి ఎర్రగుంట రమేష్ స్వామి బెనేకల్ గౌసిద్దస్వామి పెద్దన్న స్వామి లాలు స్వామి కనేకల్ వాసుస్వామి ఊడేగోళం సురేంద్రస్వామి బొజ్జస్వామి పాదయాత్ర నిర్వహించారు

# విద్యార్థులు క్రమ శిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఆర్ జెడి రవి



వేంపల్లె .. : విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్ జెడి, ఉర్దూ కళాశాల ప్రిన్సిపాల్ రవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉర్దూ కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన మనస్సుతో చాలా మంది కళాశాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు అన్నారు. ఉర్దూ కళాశాలలో విద్యార్థుల కోసం ల్యాబ్ కోసం రూ 15 లక్షలను జిల్లా కలెక్టర్ ద్వారా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. ల్యాబ్ కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు దాతలు సహకరిస్తున్నారని కాబట్టి విద్యార్థులు కూడ కళాశాలకు మంచి పేరు వచ్చే విధంగా విద్యను అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కళాశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు అధ్యాపకులు కూడ ఉన్నట్లు చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం కూడ మంచి మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయడం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం భోజనం అమలు చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు తొలగి పోయినట్లు చెప్పారు. మంచి వాతావరణంలో ప్రభుత్వం కళాశాల నిర్మాణం చేపట్టిందని కాబట్టి విద్యార్థులు కళాశాలను పరిశుభ్రంగా పెట్టుకొని విద్యను అభ్యసించాలని కోరారు. కళాశాలలో ఆహ్లాదకరమైన ఉన్న చెట్లను విద్యార్థులు కాపాడు కోవాలని సూచించారు. విద్యను నేర్చుకోవాడానికి కళాశాల దేవాలయం లాంటిదని చెప్పారు. కాబ వచ్చే ఎడాది మరింత విద్యార్థుల సంఖ్యను పెచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి సంవత్సరం శాశ్వతంగా కళాశాలలో టాపర్ గా వస్తున్న విద్యార్థులకు రూ 3 వేలు ఇవ్వడం జరుగుతుందని రిటైర్డ్ టీచర్ నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థులు సెల్ ఫోన్లులకు దూరంగా ఉండాలని కోరారు. ఇంటర్ అనేది కీలకమైన దశ కాబట్టి ఇంటర్ లో రాణిస్తే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. చెడు అలవాట్లు ప్రతి విద్యార్థి దూరంగా ఉండాలని కోరారు. టిడిపి పైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉర్దూ కళాశాలను నిర్మించడం జరిగిందని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి, ఇష్టపడి చదివి తల్లిదండ్రులుకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వ ఉర్దూ కళాశాలకు తన తండ్రి పేరు మీద కొట్టే నారపురెడ్డి తరుపున సహకరిస్తానని నారాయణ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం కళాశాలకు సిసి కెమెరాలు ఇచ్చిన దాతలకు కళాశాల తరుపున ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ హబిబుల్లా, కళాశాల కమిటీ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ బాష, ఎఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్, వేముల, చక్రాయపేట కళాశాల ప్రిన్సిపాల్ రామ సుబ్బయ్య, రహంతు బాష, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి యవనేత రజనీకాంత్ రెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా, కళాశాల కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి, సాయి పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, టిడిపి నేతలు డాక్టర్ కరీముల్లా, శివ, భాస్కర్, మహబూబ్ బాషా, కళాశాల అధ్యాపకులు,

## పర్యావరణ సహితంగా యురేనియం ప్రాజెక్ట్ ను నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### భద్రతా ప్రామాణాలను ఖచ్చితంగా పాటించాలి





పులివెందుల వేముల : పర్యావరణ సహితంగా వేముల మండలం తుమ్మలపల్లి లోని యురేనియం (యు సి ఐ ఎల్) ప్రాజెక్టు ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించి సంబంధిత అధికారులతో ప్రాజెక్ట్ పనులు, ఉత్పత్తులు, ఇతర అంశాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... గనుల్లో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా భద్రత ప్రామాణాలను పాటించాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణ, భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు. ప్లాంటేషన్( మొక్కల పెంపకం) కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు. అలాగే జిల్లా విపత్తు నిర్వహణ కమిటీతో సమన్వయం చేసుకుంటూ మాక్ డ్రిల్ లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదట యు.సి.ఐ.ఎల్ అధికారులు ప్రాజెక్టు పై పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. యురేనియం ప్రాజెక్టుకు ఏ పల్లెలు దగ్గరగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై ఆరా తీశారు. 300 ఎకరాలలో తుమ్మలపల్లి వ్యాలీలో నూతన వ్యర్థపదార్థాల స్టోరేజ్ ప్రాంతాన్ని గుర్తించినట్లు కలెక్టర్ కు తెలుపగా ఇప్పటినుంచే సర్వే పనులు మొదలుపెట్టి అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు. రోజుకు ఎన్ని టన్నుల యురేనియం ఉత్పత్తి అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అలాగే గనుల్లో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఎన్ని షిఫ్ట్ లు నిర్వహిస్తున్నారని అధికారులు అడిగితెలుసుకున్నారు. వెంటిలేషన్,హానికర వాయువులు, అంబులెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసుల రావు,యుసీఐఎల్ అధికారులు సుమన్ సర్కార్, కిషోర్ భగత్, శ్రీకాంత్, మాతి వన్నన్ సంజయ్ చటర్జీ, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పోలీస్

# రాష్ట్రాన్ని నాశనం చేసిన ఘనత వైఎస్ జగన్ దే

### వైయస్ అవినాష్ రెడ్డి పై పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి హాట్ కామెంట్స్




పులివెందుల : చంద్రబాబు నాయుడు నీతి అయోగ్ రిపోర్ట్ పై మాట్లాడితే వైయస్ అవినాష్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కడప టిడిపి నాయకులు వాసు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల లో ఇప్పటికే పింఛన్లు పెంచడం జరిగిందని, దీపం పథకం అమలు చేస్తున్నామని త్వరలోనే అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. వైయస్ జగన్ రాష్ట్రాన్ని నాశనం చేసినా కూడా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామన్నారని అన్నారు. పాద ద్వారా 6 వేల కోట్లు ఖర్చు చేశామనుకుంటున్న మీరు నీళ్ల కోసం ఇంత ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. అరటి ధరలు ఎందుకు స్థిరీకరంగా ఉన్నాయో రైతులు మాట్లాడుకుంటున్నని టన్నుకు రెండు మూడు వేలు కమిషన్ పెట్టుకునేవారని అరటి లారీల కు డీజల్ కూడా వారి బంకుల్లోనే పట్టుకోవాలని షరతు విధించారన్నారు. ముగ్గు రాయి పై కూడా కమిషన్లు తీసుకున్నారన్నారు. అమ్మ ఒడి మూడేళ్లు మాత్రమే ఇచ్చారని అది కూడా 13000 రూపాయలు ఇచ్చారన్నారు. తాము ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామన్నారు. పులివెందుల ప్రాంతం వైయస్ అవినాష్ రెడ్డి కుటుంబం చేతుల్లోకి వెళ్ళినప్పటి నుంచి ఇక్కడ విచ్చలవిడిగా మట్కా జూదం ప్రారంభమైందన్నారు. ఆ మట్కా డబ్బులతోనే బ్యానర్లు వేయడం జరిగిందన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి ఇక్కడ జూదమాడి యువత డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలు పాల్పడుతున్నారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పులివెందుల ప్రాంతంలో జరిగిన దొంగతనాలన్నీ మన రాష్ట్రానికి సంబంధించిన వారు కాదని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఆ దొంగతనాలు చేశారన్నారు. ఈ ప్రాంతంలో నీరు లేని చెరువుల కానీ ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆ సమస్యల పైన అవినాష్ రెడ్డి అధికారులతో చర్చించి వారి సమస్యలను తీర్చేలా కృషి చేయలేదన్నారు. వైయస్ జగన్ ఇంటి పక్కనే సిమెంట్ రోడ్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, భాకరాపురం ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాణి తోపు వద్ద రోడ్లు వెడల్పు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కడప అనంతపురం జిల్లాల కు ఉపమొగపడెల 3,500/- కోట్లతో చిత్రావతి డబల్ లిఫ్ట్ పనులను సాంక్షన్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 1104 యూనియన్ క్యాలెండరును ఆవిష్కరించిన తులసిరెడ్డి




వేంపల్లె : విద్యుత్ యూనియన్ 1104 కు చెందిన నూతన సంవత్సర క్యాలెండరును మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ఆవిష్కరించారు. బుధవారం 1104 యూనియన్ నాయకులు వేంపల్లెలో ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు తులసిరెడ్డిని విద్యుత్ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి 1104 యూనియన్ డైరీ ని అందించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అనేక అంశాలను విద్యుత్ శాఖ యూనియన్ నాయకులను తులసిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుల్లయ్య, సుదర్శన్, అశోక్ బాబు, సలీం, వేణుగోపాల్, హేమ చంద్ర పాల్గొన్నారు.

## 117 జీవో సవరణల మెమోకు విరుద్ధంగా విద్యార్థుల మ్యాపింగ్



రణస్థలం : జీవో 117 సవరణల మెమోకు విరుద్ధంగా విద్యార్థుల మ్యాపింగ్ జీవో ఉల్లంఘించి అధికారుల తీసుకునే నిర్ణయాల పట్ల ఎస్టీయు జిల్లా శాఖ తప్పు పట్టారు. 117 సవరణల పేరుతో విడుదల చేసిన మెమోలో 1నుండి 5తరగతుల వరకూ 60మంది పిల్లలున్న పాఠశాలలలో పంచాయతీకి ఒకటి మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయాలని మోడల్ ప్రైమరీ పాఠశాలలు కాని వాటిని బేసిక్ ప్రైమరీ పాఠశాలగా కొనసాగించాలని ఒక పంచాయతీ లో ఒకటి కూడా మోడల్ ప్రైమరీ పాఠశాల చేసేందుకు పూర్తిగా వీలు కాని పక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులను సమీప పాఠశాలలలో మ్యాపింగ్ చేయవలసి వస్తే తల్లిదండ్రులు కమిటీ తీర్మానం ఆమోదం తీసుకోవాలని స్పష్టంగా మెమో చెబుతున్నా దానికి విరుద్ధంగా తల్లిదండ్రులకమిటీ తీర్మాణాన్ని పక్కన పెట్టి విద్యార్థులు మ్యాపింగ్ ని జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి చేసి తదుపరి సమాచారాన్ని ప్రదానోపాధ్యాయులకు పలువురు మండల విద్యాశాఖ అధికారులు కు తెలియజేయడం నిబంధనలకు విరుద్ధం కాదా అని వారు ప్రశ్నిస్తున్నారు. నిన్న కూడా విద్యాశాఖా మంత్రి పాఠశాల విద్యా శాఖ, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో జరిగిన సమీక్షలో జీవో 117 ఉపసంహరణలపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ చేసి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సూచించాలని చెబుతుంటే దానికి విరుద్ధంగా అధికారులు విద్యార్థులు మ్యాపింగ్ ను పూర్తి చేయడం పూర్తిగా నిబంధనలను ఉల్లాంఘించడమేనని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ ఒక ప్రకటనలో అధికారుల నిర్ణయాన్ని తప్పు పట్టారు.

## శత శాతం విద్యార్థులు పరీక్షలు వ్రాయాలి

### పరీక్షలను పర్శీలిస్తున్న మండలవిద్యాశాఖాధికారిని బి.లావణ్యా



రణస్థలం : ఎస్ ఎ-3 పరీక్షల నిర్వహణపై మండల విద్యాశాఖాధికారిని శ్రీమతి బి.లావణ్య మండలంలో పలు పాఠశాలలను పర్శీలించారు. బుధవారం మధ్యాహ్నం పిట్టపాలెం ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాద్యాయు లతో మాట్లాడుతూ యుడైస్ ప్రాప్తికి ప్రతీవిద్యర్ధి పరీక్షలు వ్రాసేవిధంగా ఉపాధ్యాయాలు కృషి చేయాలని ఆమె సూచించారు. విద్యాప్రమాణాల అభివృద్ధికి, శతశాతం హాజరు నిలకడకు,కృషి చేయాలన్నారు. ఆమె తో పాటు సిఆర్ఎంటి శ్రీనివాస్, ఉపాద్యాయులు ఎస్. నారాయణరావు, సంగమేశ్వరరావు పాల్గొన్నారు.

## గాయపడిన దస్తగిరి రెడ్డిని పరామర్శించిన టిడిపి నాయకులు



తొండూరు : తొండూరు మండలం ఇనగలూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దస్తగిరిరెడ్డి బుధవారం జరిగిన ఘర్షణలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న విషయం తెలుసుకున్న పోలీస్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులరెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తొండూరు మండల టిడిపి ఇన్చార్జి శివ మోహన్ రెడ్డిలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దస్తగిరిరెడ్డిని బుధవారం పరామర్శించారు. అనంతరం ఘర్షణకు సంబంధించి వివరాలను దస్తగిరి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు వైద్యులతో మాట్లాడి గాయపడిన దస్తగిరిరెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి టిడిపి నాయకులు,పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిని కొనసాగించడానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి



పులివెందుల : పులివెందుల మునిసిపాలిటీ లో అభివృద్ధిని కొనసాగించడానికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను పులివెందుల మునిసిపల్ నాయకులు కోరారు. వాటిలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల మున్సిపల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారితో చర్చిస్తూ పులివెందుల మున్సిపాలిటీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్ధాంతరంగా ఆగిపోయిన , ప్రజలకు అత్యంత అవసరమైన యూజీడీ, ఎస్టీపీ, రాణి తోపు రోడ్, శ్మశాన వాటిక, వాటర్ గ్రిడ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అలాగే రేషన్ పంపిణీ వ్యవస్థ పులివెందుల లో చాలా అధ్వానంగా తయారైంది అని పేదలకు అందకుండా డీలర్ ల ఇంటి వద్ద కేవలం రెండు మూడు రోజులు మాత్రమే పంచి పేదల కడుపు కొడుతున్నారు అని, వీటి పై చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, నూర్ బాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మెన్ హాఫీజ్, కౌన్సిలర్ లు పార్నపల్లి కిషోర్, ఖాదర్, సుంకర రవి తదితరులు పాల్గొన్నారు

# కారు అద్దం ధ్వంశం చేసిన గుర్తుతెలేని వ్యక్తులు




పులివెందుల : పులివెందుల పట్టణంలోని ఋషి స్కూల్ వెనుక భాగంలో ఉన్న వైకాపా నాయకుడు, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి కారు వెనుక సైడు అద్దాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజారు నుండి రాత్రి ఇంటికి వచ్చి కారు ఇంటి పక్కలో పెట్టి వెళ్ళడం జరిగిందన్నారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో పగలగొట్టి ఉంటారని ఆయన అన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.


# డీఈఓ శంషుద్దీన్ ను సన్మానించిన డైట్ పూర్వ విద్యార్థులు..



పులివెందు : కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కర్నూల్ డైట్ ప్రిన్సిపల్ శంషుద్దీన్ ని రాయచోటి డైట్ కి చెందిన 2003 మరియు 2005సంవత్సరం కు సంబంధించిన డైట్ విద్యార్థులు డీఈఓ శంషుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బొకేలు, అందజేసి డిఇఓ కార్యాలయం నందు సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ తన విద్యార్థులందరూ ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడినందుకు చాలా గర్వంగా మరియు ఆనందంగా ఉందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యాస్మీన్ ,సంగీత, కల్పన, సుహాసిని, లత ,సరిత ,రెడ్డమ్మ, గంగాధర, రెడ్డి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో విచిత్రమైన ఆకారం

వేంపల్లె : సూర్యోదయ సమయంలో బుధవారం ఆకాశంలో ఒక విచిత్రమైన ఆకారం కనిపించింది. స్థానిక పాపాగ్ని నది ఒడ్డున ఉన్న ఎద్దుల కొండ కు ఎదురుగా ఉదయం 5:30 గంటల నుండి ఆరున్నర గంటల వరకు నాగుపాము పడిగేత్తినట్లుగా ఈ ఆకృతి కనిపించింది. తిరుమల లోని తరిగొండ వెంగమాంబ అన్నదాన భవనంలో విశేషంగా ఆకర్షించే పెయింటింగ్ ఆకారంలో ఉందని ప్రజలు చర్చించు కుంటున్నారు.అంతేకాకుండా ఆ ఆకృతి నుంచి వెలుగైన కిరణాలు వచ్చి ఎద్దుల కొండపై పడ్డాయి. అవి గమనించిన ఎద్దుల కొండపై ఉన్న వృషభ చలేశ్వర స్వామి ఆలయ వాచ్ మెన్ వెంకటేష్, సతీష్ లు తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించేందుకు ప్రయత్నించగా ఒక్కసారిగా వారి సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ అయినట్లు అయిపోయినాయి. ఒక గంట వరకు వారి సెల్ ఫోన్లు పనిచేయలేదు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలకు తెలియజేశారు. అందరూ ఆసక్తిగా చూస్తూ ఈ దృశ్యాన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించినందుకు ఎగబడ్డారు. మౌని అమావాస్య రోజున ఆకాశంలో ఇలాంటి అద్భుతం జరగడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. 8 సంవత్సరాలకు ఒకసారి మౌని అమావాస్య వస్తుందని ఆలయ అర్చకులు హరి ప్రవీణ్, శంకరమంచి ప్రసాద్ శర్మ లు చెబుతున్నారు. ఇలాంటి అమావాస్య రోజున ఆకాశంలో వింతైన దృశ్యాలు కనిపించడం మామూలే అని అన్నారు.



# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ని పరామర్శించిన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్



పరకాల : హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు రిటైర్డ్ (విఆర్ఎస్) ఐపిఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు నాయకులు.

# శ్రీ శ్రీ శ్రీ నల్లమ్మ తల్లి పంచమ వార్షికోత్సవ తిరునాల సందర్భంగా రివర్స్ ట్రాక్టర్ల పందాలు



కడప : వీరపునాయినిపల్లి మండలం, కీర్తి పల్లె గ్రామం లో ఈనెల 31వ తేదీన శుక్రవారం శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల కన్నుల పండుగగా జరుగునని దేవాలయ చైర్మన్ రామి రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ తిరుణాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామం నందు శ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల సందర్భంగా బుధవారం చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చి రివర్స్ ట్రాక్టర్ల పందాలలో పాల్గొన్నారు.గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసేమన్నారు.30 తేదీన 6 గంటలకు గణపతి పూజ స్వస్తి వాచనము మండప ఆరాధన అమ్మవారికి విశేషాలు కుంకుమార్చనలు జరుగును అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర్సింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి హాజరై బండలాగుడు పోటీలలో పాల్గొని పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగలరన్నారు. అలాగే ఈ తిరుణాల సందర్భంగా కీర్తి పల్లె గ్రామానికి సంబంధించిన అన్ని కులాల వారి ఆడబిడ్డలకు పసుపు కుంకుమ చీర జాకెట్ ఒడి బియ్యం సాంప్రదాయపద్ధంగా ఇవ్వబడునన్నారు కావున ఈ తిరుణాలకు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# కుంభ మేళా తొక్కిసలాట బాధాకరం

## పులివెందుల జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



వేంపల్లి : ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా లో చోటు చేసుకున్న తొక్కిసలాట బాధాకరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం ఆయన వేంపల్లి పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహా కుంభమేళ ఘటనలో 20 మందికి పైగా చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభ మేళా కు వెళ్ళే భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహా కుంభ సంఘం ఘాట్ వద్ద విపరీతంగా జనం రద్దీతో క్యూలైన్ల లో ఉన్న సమయంలో ఒక్కసారిగా తోపులాట జరిగి బారికేడ్లు విరిగి ఈ సంఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. కావున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని దాసరి రవిశంకర్ సూచించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు నాగ మల్లికార్జున, మహేష్ , మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# టిడిపి తోనే బీసీ లకు సాధికారిత వచ్చిందనడం అబద్ధం

కాంగ్రెస్ తోనే బీసీ లకు సాధికారిత వచ్చింది.

వేలూరు శ్రీనివాసులరెడ్డి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పులివెందుల : టిడిపి తోనే రాష్ట్రం లో బీసీ లకు రాజకీయ,ఆర్థిక,సామాజిక సాధికారిత వచ్చిందని కేంద్ర మంత్రి రాం మోహన్ నాయుడు,మరి కొంత మంది టిడిపి నాయకులు వ్యాఖ్యానించడం లో వాస్తవం లేదు. బీసీ లకు రాష్ట్రంలో సాధికారిత కల్పించింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 23-7-1970 న జీవో 1793 ద్వారా బీసీ లకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది.అప్పటికి టిడిపి, బిజెపి, వైకాపా, జన సేన పార్టీలు పుట్టనే లేదు.ఈ జీవో వల్ల లక్షలాది మంది బీసీ లు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారు. 1987 లో యన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీ లకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించింది వాస్తవం.కానీ 1993లో కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్య మంత్రి గా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను34 శాతానికి పెంచింది.దీనివలన లక్షలాది మంది బీసీ లు సర్పంచులుగా,మండల పరిషత్ అధ్యక్షులుగా,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లుగా,మున్సిపల్ చైర్మన్లు గా,మేయర్లుగా ఎన్నికయ్యారు. 2008 కి ముందు యస్సీ,ఎస్టీ విద్యార్థులకు మాత్రమే స్కాలర్ షిప్ పథకం వుండేది.రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం యస్సీ,ఎస్టీ లతో పాటు బీసీ లకు కూడా ఫీజ్ రీ ఇంబర్స్ మెంటు,స్కాలర్షిప్ పథకాలు ప్రవేశ పెట్టింది.దీనివలన లక్షలాది మంది బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందారు. 1968 లోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమీషన్ ఏర్పాటు చేసింది. 1974 లో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. 1975 లో బీసీ డైరెక్టరేట్ ఏర్పాటుచేసింది. 2009 లో ఉప్పర,వాల్మీకి,పూసల,భట్రాజుల కార్పొరేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బీసీ లకు రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టళ్లు, దోబీఘాట్లు, స్టడీ సర్కిల్లు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. బీసీ ల ఆరాధ్య దైవం జ్యోతి రావు పూలే జయంతిని,వర్ధంతిని అధికార పూర్వకంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కాబట్టి ఏ విధంగా చూసినా బీసీలకు సాధికారిత కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని వేలూరు శ్రీనివాసులు అన్నారు.

# కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ను వెంటనే నిర్మించాలి

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్..



కడప : విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా క్రీడా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయవర్ధన్, అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి సుబ్బమ్మ లు మాట్లాడుతూ.... కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే రాయలసీమ జిల్లాలలోని అనేక వేల మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపాధి అవకాశాలు దొరుకుతాయని కానీ అటువంటి ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేయకుండా కేవలం తమ యొక్క స్వార్ధ లాభ ప్రయోజనాల కోసం మాత్రమే శంకుస్థాపన వరకు పరిమితం అవుతూ నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ అవకాశాలు లేక రాయలసీమ జిల్లాల నుండి అనేక మంది నిరుద్యోగులు విదేశాలకు వెళ్తూ పొట్ట నింపుకుంటూ, జీవనం సాగిస్తున్నారని ఎన్నికలు ముందు మాత్రం మా ప్రభుత్వం వస్తే ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాత్రం ఉక్కు పరిశ్రమ గురించి మాట్లాడే నాయకుడే లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో శంకుస్థాపనలకు పరిమితం చేస్తూ కోట్ల రూపాయల వృధా చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని ఏ ప్రభుత్వానికి లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలబడి వెనుకబడిన రాయలసీమ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమలు వెంటనే నిర్మించాలని లేకుంటే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుట్టుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత అగ్రగామి మహిళా సమితి జిల్లా నాయకురాలు అరుణకుమారి పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా రెండో సారి కోడూరు మల్లికార్జున ఏకగ్రీవ ఎన్నిక

ఏబీవీపీ..



కడప : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43వ రాష్ట్ర మహాసభలు విశాఖపట్నం మహానగరంలో అల్లూరి సీతారామరాజు నగరంలో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు 2000 మంది కార్యకర్తలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. 43వ రాష్ట్ర మహాసభలలో ఉమ్మడి కడప జిల్లా పెనగలూరు మండలానికి చెందిన కోడూరు మల్లికార్జున ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారు 2013 నుంచి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ కార్యకర్త జీవితాన్ని ప్రారంభించి గతంలో పెనగలూరు మండల కన్వీనర్ గా, రాజంపేట ఉపాధ్యక్షులు గా,నగర కార్యదర్శి గా, రైల్వేకోడూరు భాగ్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా యస్ ఫ్ డి కన్వీనర్ గా, జిల్లా హాస్టల్ కన్వీనర్ గా, జిల్లా కో కన్వీనర్ గా, విభాగ్ కన్వీనర్ గా రాష్ట్ర కార్యాసమితి సభ్యులు గా బాధ్యతలు నిర్వహించడం జరిగింది.వారు ప్రస్తుతం కడప నగరంలోని బసవ రామ తారకం మెమోరియల్ లా కాలేజ్ లో యల్ యల్ బి చదువుతు విద్యార్థులు,నిరుద్యోగుల కోసం, గత ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ అంటూ దగా డీఎస్సీ విడుదల చేసిన ప్రభుత్వం కు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించడం జరిగింది అలాగే పెండింగ్ లో ఉన్న ఫిజు రియంబర్స్మెంట్ విడుదల కొరకు జిల్లాలో అనేక ఉద్యమాలు చేస్తూ నిరుద్యోగుల కోసం కొలువు దీక్ష పేరుతొ ఉద్యమం చేయడం జరిగింది.విద్యరంగం,హాస్టల్ సమస్యల కొరకు అనేక ఉద్యమాలు చేయడం జరిగింది.నిరంతరం విద్యార్థులతో మమేకమవుతు విద్యరంగ సమస్యలను, విద్యావ్యవస్థ మార్పు కోసం ఉమ్మడి జిల్లాలో అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. తనపై నమ్మకం నుంచి సామాన్య కార్యకర్త నుంచి తనకు రెండోసారి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా బాధ్యత ఇచ్చిన రాష్ట్రశాఖ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున కు బాధ్యత రావడంతో జిల్లాలోని కార్యకర్తలు ఏబీవీపీ అన్నమయ్య జిల్లా కన్వీనర్ జేపీ నాగిరెడ్డి,కడప జిల్లా కన్వీనర్ మాణిక్య రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మి,పవన్,ప్రశాంత్, జావీద్,ఆర్ఫ్ కళాశాల అధ్యక్షులు విష్ణు,రంగ, చందు, గోవర్ధన్, శరణ్, శివనారాయణ, చందు, పుల్లయ్య,వెంకీ, లిఖిత్ జిల్లాలోని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి డిమాండ్..



కడప : రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా సంవత్సరానికి 5 నెలలు ముందుగా ముందస్తు అడ్మిషన్ చేస్తున్నారని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కడప నగరం స్థానికంగా జరిగిన సమావేశంలో రేవల్యూష నరివిద్యార్థి సంఘం ( ఆర్ ఎస్ యు ) రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకపోయినా రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు ఇష్టం వచ్చినట్లు తప్పుడు ప్రచారము చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభలకు గురిచేస్తూ ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని అలా చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల రాష్ట్రంలోని విద్యాశాఖ అధికారులు ఏమి తెలియనట్లు వ్యవహరించడాన్ని చూస్తూ ఉంటే ప్రత్యక్షంగా పరోక్షంగా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్నట్టు అర్థం అవుతుందని తెలిపారు. అక్రమ అడ్మిషన్లు చేయడమే కాకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారం చేసుకుంటున్నారనితెలిపారు. అలాగే ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థులు ఆత్మహత్య సంఖ్య పెరిగిందని అయినా కూడా ఏ ఒక్క కళాశాల, పాఠశాలపై చర్యలు తీసుకో లేదని తెలిపారు. విద్యార్థులు ఆత్మహత్యలకు గల కారణాలను ప్రభుత్వం గుర్తించి కార్పొరేట్ విద్యాసంస్థల అవలంబిస్తున్న ధోరణిని నియంత్రించకపోతే భవిష్యత్తులో అనేక సంఘటనలు జరగడానికి అవకాశం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రి లోకేష్ గారు చొరవ తీసుకొని నిబంధనలు పాటించని ఆ కార్పొరేట్ విద్యాసంస్థలపై రాష్ట్రవ్యాప్తంగా విచారణ జరిపించి అలాగే ముందస్తు అక్రమ అడ్మిషన్ చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. అడ్మిషన్ల పేరుతో కళాశాల, పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారని టార్గెట్ ఇచ్చి మరి ముందస్తు అక్రమ అడ్మిషన్ చేస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని నియంత్రించకపోతే భవిష్యత్తులో చిన్న బడ్జెట్ ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలో మూతపడే అవకాశం ఉందని తెలిపారు.ఈ సమావేశం లో స్థానిక నాయుకులు రాజేష్, అమర్ రాజు, సునీల్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన దళిత నాయకుడు పెనుబాల



కడప : ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఈ.జీ. అశోక్ కుమార్ ను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్, దళిత నాయకుడు పెనుబాల విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన తనయుడు బిజువేంద్ర కుమార్ తో కలిసి ఎస్పీని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పెనుబాలు మాట్లాడుతూ గతంలో కడప సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా అశోక్ కుమార్ సమర్థవంతంగా నిధులు నిర్వహించి పేద, బడుగు బలహీన, మైనార్టీ, దళిత,గిరిజన వర్గాల ప్రజలకు న్యాయం చేయడంలో అగ్రభాగాన నిలిచారని కొనియాడారు, తిరిగి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

# గుండు నాగప్ప స్వామి ప్రతిమల వద్ద ప్రత్యక్షమైన నాగు పాము

-నాగు పామును చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు

-గ్రామాలు సుభిక్షంగా చల్లంగా ఉండేలా చూడు స్వామి అంటూ వేడుకున్న కొర్రకోడు చోళసముద్రం ప్రజలు



కూడేరు : కూడేరు మండలం కొర్రకోడు- చోళసముద్రం గ్రామాల మధ్య ఉన్న పురాతనమైన గుండు నాగప్ప స్వామి ప్రతిమల వద్ద బుధవారం పెద్ద నాగుపాము ప్రత్యక్షమైంది. పామును చూడడానికి ఆ రెండు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కొన్ని గంటలపాటు అక్కడే నాగుపాము ఉంది.... వివరాల్లోకి వెళితే ఫిబ్రవరి 1, 2 తేదీల్లో గుండు నాగప్ప స్వామి ప్రతిమలకు సంప్రోక్షణ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించనున్నారు .ఈ నేపథ్యంలో అక్కడ నాగుపాము ప్రత్యక్షం కావడం విశేషాన్ని సంతరించుకుంది. సంప్రోక్షణ విగ్రహ ప్రతిష్టలకు ముందుగానే నాగప్ప స్వామి ప్రత్యక్షమయ్యారని ప్రజలు భావించారు. కోరిన కోరికలు తీర్చే మహిమగల స్వామి గుండు నాగప్ప స్వామి అని ప్రజలు పేర్కొన్నారు. నాగప్ప స్వామి గ్రామం సుభిక్షంగా ఉంటూ చల్లంగా చూడు స్వామి అంటూ కొర్రకోడు చోళసముద్రం గ్రామాలకు చెందిన ప్రజలు వేడుకున్నారు. కొన్ని గంటల తర్వాత నాగు పాము పక్కనే ఉన్న చెట్టు వైపు వెళ్లి కనిపించకుండా పోయింది.



# పశువైద్య శిబిరాలను - పశుపోసకులు ఉపయోగించుకోండి

## డాక్టర్ మంగేష్, మరియు డాక్టర్ సుబ్బరాయుడు




లింగాల : వాడి పశువులు ఉన్న రైతులు వాటి ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండాలని పశు సమర్ధన శాఖ ఉపసంచారకులు డాక్టర్ ఎన్.యస్. మంగేష్, మరియు డాక్టర్ యం. సుబ్బరాయుడు, పేర్కొన్నారు. లింగాల మండలంలోని, అంకెవానిపల్లి, మరియు ఎగువపల్లి గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. డాక్టర్ మంగేష్,మాట్లాడుతూ అంకెవానిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. 804 గొర్రెలు, మరియు మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 125 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. పశుపోషకులు మరియు గొర్రెలు,మేకల యజమానులకు వాటి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎగువపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత పసుపు పూసక శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. 500 గొర్రెలు మేకలు కలిపి నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 78,పశువులకు నట్టల నివారు మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే పాడి రైతులకు గొర్రెలు, మరియు మేకల, యజమానానికి పశువులకు సాధారణ చికిత్సలు, గర్భకోస వ్యాధి చికిత్సలు, కృత్రిమ గర్భాధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఏ, నాగ నాయక్, ఏ హెచ్ ఏ, ధనుంజయ రెడ్డి, ఏ హెచ్ ఏ, లతీసావలి, ఏ హెచ్ ఏ, నరేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాస ఉత్సవం




వరంగల్ : నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో వరంగల్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారము జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వి గోవర్ధన్ మాట్లాడుతూ. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇల్లు చేరుకునే విధంగా చూడాలని ఆయన సూచించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే ప్రమాదవశాత్తు ఏమైనా సంఘటనలు జరిగినట్లయితే ప్రాణాల మీదికి తెచ్చుకునే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో వాహనదారులు ఎప్పటికప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి చట్ట వ్యతిరేకమైన పనులను చేస్తూ కనిపించినట్లయితే వారి గురించి వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం. సెల్ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపడం లాంటి పరిణామాలకు పాల్పడి రోడ్డు ప్రమాదాలకు బలి కాకూడదని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి మన వ్యక్తిగత సమాచారాన్ని ఎదుటివారికి తెలవకుండా గోపయ్యంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. అపరిచిత ఫోన్ కాల్ వచ్చిన వాట్సాప్ లో అపరిచిత మెసేజ్లు వచ్చిన వాటిపై రెస్పాండ్ కాకూడదని సూచించారు. అతివేగం హానికరమని గుర్తించి వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామస్తులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ నిర్ణయం.. అభినందనీయం

-అంగన్వాడి కార్యకర్తలు



కూడేరు : అంగన్వాడి కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలు, హెల్పర్లు మరణిస్తే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.15000 కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం అభినందనీయమని అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. బుధవారం కూడేరులో అంగన్వాడి కార్యకర్తలు శ్యామల నాగలక్ష్మి కుమారి, కళావతి, హెల్పర్లు నాగలక్ష్మి లీలావతి మాట్లాడారు. ప్రభుత్వం జీవో విడుదల పట్ల వారు వర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వమేలును అంగన్వాడీలు మర్చిపోరన్నారు.

# మట్కా రాస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



వల్లూరు : అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వబోమని సీఐ రోషన్ అన్నారు, కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కమలాపురం సిఐ ఎస్ కె రోషన్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ ప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి వల్లూరు మండల పరిధిలోని గణేష్ పురం బస్టాండ్ సమీపంలో మూతపడిన పాత పెట్రోలు బంకు దగ్గర మట్కా రాస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసరు, ఈ సందర్భంగా సీఐ రోషన్ మాట్లాడుతూ మట్కా రాస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 50420 రూపాయల స్వాధీన పరచుకుని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు, మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అనగా గ్యాంబ్లింగ్ మట్కా క్రికెట్ బెట్టింగ్ గంజాయి, అక్రమ ఇసుక రవాణా, అక్రమ మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు డయల్ 112 కు గాని, నెంబర్ 9121100529 నెంబర్ కానీ వల్లూరు పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి తెలిపి వాటిని అరికట్టుటకు సహకరించలన్నారు, పై విధముగా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి పోలీస్ శాఖ తరపున తగిన పారితోషకము ఇవ్వబడుతుందని తెలిపారు..

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ని కలిసిన నూతనంగా ఎన్నికైన రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు.



అనంతపురం, : అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం నూతనంగా ఎన్నికైన రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికను రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌని సంజీవరెడ్డి, సెక్రటరీ పుట్లూరు హరిప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ కే.శ్రీనివాసమూర్తి, వైస్ ప్రెసిడెంట్ లు టీ. హరిప్రసాద్, ఎన్. చంద్రరేఖ, పి. మారుతి ప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు దాసరి భరత్ కుమార్, పి.నారాయణస్వామి, ఎస్.షాహిద్ అక్రమ్ లు పాల్గొన్నారు.

# గాంధీజీ సిద్ధాంతాలు అమలు పరచిన

-ధర్మవరం చేనేత ప్రముఖులు పల్లెం కృష్ణ.



ధర్మవరం : ధర్మవరం పట్టు చీరలకు ప్రసిద్ధి అదే విధంగా ఖాదీ వస్త్రాలు ధరించమని అలనాడు స్వాతంత్ర్యం రాక పూర్వం మహాత్మా గాంధీజీ ధర్మవరం పర్యటించారు.ఆయన పర్యటన లో పై విషయం తెలిపారని ఈ విషయం మా తాత దివంగత ఎమ్మెల్యే పల్లెం వేంకటేశన్ ను పలకరించి వెళ్లారని ధర్మవరం యువ చేనేత ప్రముఖులు పల్లెం కృష్ణ తెలిపారు..ఆయన అప్పట్లో కాలి నడక న ధర్మవరం బత్తలపల్లి రోడ్డు లో గొట్లూరు మీదుగా అనంతపురం వైపు వెళ్లారన్నారు.ఆ మహనీయుడు పర్యటన జరిపిన ప్రదేశం కాబట్టి ఇప్పటికీ ఖాదీ వస్త్రాలు ఇక్కడ విక్రయించడం జరుగుతోందని అన్నారు.మహాత్మా గాంధీజీ బాట మాకు శరణ్య మని ధర్మవరం చేనేత ప్రముఖులు పల్లెం కృష్ణ ఈ సందర్బంగా పేర్కొన్నారు.నేసే పేట లో పుట్లమ్మ గుడి వద్ద దేశ నాయకులు వస్తే వారికి అక్కడే ఘనంగా స్వాగతం పలికే వారన్నారు.అలనాటి అపురూప జ్ఞాపకాలు ఆయన గాంధీజీ వర్ధంతి సందర్బంగా తెలియజేసారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని ఆయన స్వాతంత్ర్య అమర వీరులకు ఈ సందర్బంగా జోహార్లు అర్పించారు.స్వాతంత్ర్య సమర యోధులు ఇక్కడే కలుసుకునే వారు ఎంతో చరిత్ర వున్న పుట్లమ్మ గుడి ప్రసిద్ధి చెందినది.క్విట్ ఇండియా ఉద్యమం ధర్మవరం లోనే పాటించడం విశేషం.మహాత్మా గాంధీజీ ఆశయాలు నిజం చేయాలని ఆయన ఈ సందర్బంగా పిలుపు నిచ్చారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, : జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, మార్చి - 2025పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, మార్చి - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**ప్రాక్టికల్స్ :**

ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు (ఒకేషనల్) ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు (జనరల్) ప్రాక్టికల్స్ ను ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 149 జూనియర్ కళాశాలలు ఉండగా, అందులో 73 జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**థియరీ పరీక్షల షెడ్యూల్ :**

- మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు థియరీ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో



మొత్తం 63 జూనియర్ కళాశాలలలో థియరీ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల కోసం 18 జోన్ లను 23 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనరల్ విద్యార్థులు 18,591 పరీక్షలు హాజరు కానుండగా, అందులో ఎంపీసీ విద్యార్థులు 15,584 మంది, బైపీసీ విద్యార్థులు 3,007 మంది హాజరవుతారన్నారు. అలాగే ఒకేషనల్ కు సంబంధించి మొదటి సంవత్సరం 2,263 మంది, రెండవ సంవత్సరం 1,751 మంది కలుపుకొని మొత్తం 4,014 మంది హాజరవుతారు. ఈ పరీక్షల కోసం డిఆర్ఓని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, పరీక్షల కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్ట్రాంగ్ రూంని మరియు డిఆర్డిసి రూమ్ ని తనిఖీ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్స్, హెల్త్ సిబ్బందిని నియమించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ ఐడి కార్డులు ఉపయోగించాలని, ఈ విషయం అందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులందరికీ మంచినీరు అందించాలని, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, డివిఈవో, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, ప్రత్యేక అధికారి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకరయ్య, డి.ఈ.సి-1 గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సలాబాయి, డి.ఈ.సి-1 అనంతపురం (గర్ల్స్) కేఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగరత్నమ్మ, డి.ఈ.సి-2 ఆత్మకూర్ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్సెస్ రంగయ్య, డి.ఈ.సి-3 అనంతపురం ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గురుప్రసాద్,(ఒకేషనల్ డి.ఈ.సి) ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, పోస్టల్ సూపరింటెండెంట్ గుంపస్వామి,

# వికసిత్ అనంతపురం దిశగా లక్ష్య సాధనకు కృషి చేయాలి.

## 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్.

అనంతపురం, : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అనంతపురం జిల్లాలో " కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో 20 సూత్రాల కార్యక్రమం చైర్ పర్సన్ లంకా దినకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ.. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి లక్ష్యం వికాసిత భారత్ 2047 అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష స్వర్ణాంధ్ర 2047 అని, ఈ లక్ష్యంతో చేసే కార్యాచరణ ద్వారానే అనంతపురం పార్లమెంట్






పరిధిలోని ప్రస్తుత సవాళ్లను అధిగమించి విజయవంతంగా " వికసిత అనంతపురం "గా దిశగా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం మరియు 2019- 24 మధ్య జరిగిన అవకతవకలు మరియు ప్రస్తుత అమలు తీరు పైన, ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత త్రాగునీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ అమలు తీరు, అనంతపురం పట్టణంలో అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలపైన, గ్రామీణసడక్ యోజన, లక్ పతి దీదీ, కళ్యాణ్ అన్నయోజన, పీఎం సూర్య ఘర్ మరియు కుసుమ్, పీఎం ఆవాస యోజన, పీఎం విశ్వకర్మ, మరియు పట్టణ అభివృద్ధి నిధుల వినియోగ ప్రణాళిక, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను ఎలెక్ట్రానిక్ వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు మరియు పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాలపైన సమీక్ష చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఉపాధి హామీలో మెటీరియల్ కాంపోనెంట్ 201.63 కోట్లలో ఇప్పటివరకు 115.76 కోట్లు మాత్రమే వ్యయం అయినందున దాదాపు 85 కోట్లు నిధులు మురిగిపోయే ప్రమాదం ఉన్నందున, ప్రణాళికబద్ధంగా ఖర్చు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే గత 5 సంవత్సరాలు ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ ఖర్చు చేసిన వివరాలను మరియు నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన వివరాలు ఇవ్వమని అధికారులను ఆదేశించారు. గత 5 సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయం ద్వారా కల్పించిన ఆస్తుల నాణ్యత మరియు నిబంధనలకు విరుద్ధంగా చేసిన వ్యయం పైనా విచారణ చేయమని జిల్లా జాయింట్ కలెక్టర్ కు చెప్పడం జరిగింది. ఒక రోజుకు ఉపాధిహామీ వేతనం రూ. 300 అయితే జిల్లాలో సగటున రూ.263.20 మాత్రమే, మిగతా జిల్లాలకన్నా సగటు వేతనం బాగానే చెల్లిస్తున్నప్పటికీ ఇంకా పెంచేందుకు కృషి చేయాలన్నారు. గత 5 సంవత్సరాలు జల్ జీవన్ మిషన్ దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత లేకుండా 2019-24 మధ్య పనులు చేయడం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాలు జిల్లా చేరుకోలేక పోయిందని మరియు నిధులు దుర్వినియోగం జరిగిందని, సమీక్షకు అధికారులు సరైన సమాచారంతో రావాలని ఆదేశించడం జరిగింది. దాదాపు రూ.619.45 కోట్ల అంచనాతో మొత్తం 2,119 పనులు ప్రారంభించగా, నాణ్యత లేకుండా పనులు చేయడం లేదా సకాలంలో పనులు పూర్తి చేయకపోవటం మరియు పురోగతి లేని కాంట్రాక్టులు రద్దు చేసి పునః ప్రారంభం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. పూర్తి చేశామని లేదా కొనసాగే పనులు అని చెప్పే పనుల నాణ్యత పైన సందేహాలు నివృత్తి కావలసి ఉందని, జిల్లాలోని మొత్తం 4.34 లక్షల గ్రామీణ గృహాలకుగాను 3,61,155 గృహాలకు పూర్తి చేసినట్లు అధికారులు గణాంకాలు ఇవ్వగా, దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత ఆధారంగా పూర్తి అయిన పనులు ఏన్ని అంటే సరైన సమాధానం లేదు. ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి జిల్లాలో 5 దీర్ఘకాలిక నీటి వనరులతో కుళాయి ద్వార సురక్షిత త్రాగు నీరు ఇచ్చే లక్ష్యంతో సవరించిన డీపీఆర్ తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారని, జిల్లా కోసం గత 5 సంవత్సరాల అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగం అయ్యే విధంగా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు చైర్ పర్సన్ సూచన ఇవ్వడం జరిగింది. "గ్రామీణ సడక్ యోజన " కింద గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరగాల్సినటువంటి అవసరం ఉందని అధికారుల దృష్టికి తేవడం జరిగింది, ఇంకా దీర్ఘకాలంగా ముగిలిపోయిన పాత పనులు త్వరగా పూర్తి చేయాలని తెలపడం జరిగింది 219. 59 కిలోమీటర్లకు 1,889 పనులకు సంబందిచి దాదాపు 104.82 కోట్ల అంచనా వ్యయం కాగా,169 కిలోమీటర్లకు సంబంధించిన 1,469 పనులు పూర్తి అయ్యి 55.44 కోట్లు ఖర్చు చేశారు. అంచన వ్యయంకు వాస్తవ ఖర్చుతో పోలిస్తే పూర్తి అయిన పనులు ఎక్కువగా కనబడింది, ఈ అంశం పైన అధికారుల నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లాలో స్వయం సేవ గ్రూపులలోని మహిళలను 97,144 లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే " లాక్ పతి దీదీ" లుగా మంది మహిళలను గుర్తించగా, లక్ష్యంని వేగంగా అందుకోవాలని ఆదేశించడం జరిగింది. పీఎంఏవై అర్బన్ క్రింద జిల్లాలో కేటాయించిన 76,967 గృహలకు, పూర్తి అయినవి 33,007 వేలు మాత్రమే. అలాగే పీఎంఏవై గ్రామీణ్ లలో 5,323 పూర్తి అయిన గృహాలు 1,427 మాత్రమే. అయితే నివాసయోగ్యమైన మౌలిక సదుపాయాల కల్పన లేక లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారు, మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టిడ్కో 12,096 గృహాలలో రాష్ట్రంలోనే చాలా తక్కువగా 320 పూర్తి కావడం భాదాకరమన్నారు. పట్టణాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటి సరఫరా కోసం తాడిపత్రి కార్పొరేషన్ కోసం అమృత్ 1.0 క్రింద 2017లో కేటాయించిన నీటి సప్లై అభివృద్ధి పనులకు సంబంధించిన 145.14 కోట్ల నిధులకు సంబంధించిన పనులలో ఇప్పటివరకు 67.25 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పనులకుగాను 66 శాతం మాత్రమే పూర్తి అయ్యాయి. ఇంకా పనులు పూర్తి కానీ పరిస్థితిలో ఉన్నాయన్నారు. రూ.21.37 కోట్ల రూపాయిల అనంతపురం స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు 1 శాతం మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. గుంతకల్లు మున్సిపాలిటీ అమృత్ 1 .0 ద్వారా ప్రజలకు నీటి సరఫరా కోసం 26.71 కోట్ల రూపాయిలు ప్రతిపాదనలు చేయడం జరిగింది, ఇందులో కేవలం 1 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. ఇంత దారుణమైన పరిస్థితులకు కారణం గడచిన 5 సంవత్సరాల అస్తవ్యస్థ విధానాలు. ఇప్పుడు అమృత్ 2.0 క్రింద నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులు సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అమృత్ 1.0 లో పూర్తికాని పనులకు అమృత్ 2.0 అనుసంధానానికి ప్రతిపాదనలు లేవు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని అమృత్ 2.0 ప్రతిపాదనలు పంపమని తెలపడం జరిగింది. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలి, ఈ పథకం క్రింద కనిష్ఠంగా 30 వేలు, గరిష్ఠంగా 78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. స్వయం సేవ గ్రూపులతో అనుసంధానం అయ్యి నిర్దేశించిన లక్ష్యాలు అందుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ పథకం క్రింద 5,268 రిజిస్ట్రేషన్లు పూర్తి అయినా, ఇన్స్టాలేషన్ చాలా మందగమనంగా కేవలం 785 మాత్రమే అయ్యాయి, ఎస్సీ, ఎస్టీల సర్వీసులు 71,170 ఈ కేటగిరీ వర్గాల పైన ప్రత్యేక దృష్టి అవసరమని చెప్పడం జరిగింది. విద్యుత్ శాఖ వారు సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల వారితో సమన్వయంతో పని చేస్తేనే లక్ష్యాలు పూర్తి అవుతాయి కాబట్టి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించడం జరిగింది. వ్యవసాయ రంగానికి సాయం : పీఎం కుసుం ద్వారా నాణ్యమైన నిరంతరాయ వ్యవసాయ విద్యుశ్చక్తి సరఫర కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం పురోగతి పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సకాలంలో ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల పీఎం ఫసల్ బీమా యోజన ప్రయోజనం 2019 -24 మధ్య నష్టపోయిన రైతులకు అందలేదని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో లక్షల రైతులు సంవత్సరానికి 6 వేలు కిసాన్ సమ్మాన్ నిధి సహాయం పొందుతున్నారన్నారు. పీఎం కృషి సిచ్చాయి యోజన క్రింద డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లను సబ్సిడీ పైన అందించాలన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం " ప్రకృతి సేద్యాన్ని "రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది, రైతులకు ప్రకృతి సేద్యం పై అవగాహన కార్యక్రమాలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతులను ప్రోత్సహించాలని ఆదేశించడం జరిగింది. కేంద్ర పథకాలు ప్రాజెక్టులు, రాష్ట్ర స్థాయిలో అమలవుతున్న వివిధ పథకాల సంబంధించి క్షేత్రస్థాయిలో పనితీరును ఏ విధంగా ఉందో తెలుసుకునుటకు అనంతపురం జిల్లా పర్యటన రావడం జరిగిందని, చాలా విస్తృతంగా అనేక అంశాలపై చర్చించి మాకు కావలసిన సమాచారాన్ని అధికారులతో అడిగి తెలుసుకోవడం జరిగిందని, వారికి కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తదుపరి మాకు కావాల్సిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా అందించాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి సలీం భాష, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలి.

-అన్న క్యాంటీన్ లను ప్రతి రోజూ తనిఖీ చేయాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

-నగరంలోని జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ ని, బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని, భోజనం తయారి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

-అన్న క్యాంటీన్ లో స్వయంగా టోకన్ తీసుకొని లైన్ లో నిలబడి అన్నం పెట్టించుకుని సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్.









అనంతపురం,:జిల్లాలోని ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం పట్టణంలోని జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ ని, బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ లో స్వయంగా కౌంటర్ దగ్గరికి వెళ్లి టోకన్ తీసుకొని లైన్ లో నిలబడి అన్నం పెట్టించుకుని సామాన్య ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేసి, అనంతరం ప్లేట్ ని శుభ్రపరిచారు. ఇందులో భాగంగా భోజనం నాణ్యతగా ఉందా అంటూ ప్రజలతో ఆరా తీశారు. భోజనం బాగుందని ప్రజలు తెలిపారు. అనంతరం భోజనం తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ బియ్యం, ఇతర వస్తువులు నాణ్యతగా ఉన్నాయా లేదా అంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ లో సిబ్బంది సరిగా పనిచేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఏజెన్సీని మార్చాలని ఆదేశించారు. బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద శానిటేషన్ మరింత మెరుగుపరచాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలని, అన్న క్యాంటీన్ లలో సమయానికి భోజనం నాణ్యతగా పెడుతున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అన్నిచోట్ల నాణ్యతగా భోజనం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ ఆర్డీ విశ్వనాథ, తదితరులు పాల్గొన్నారు.

### విద్యాశాఖలో దళిత ఉపాధ్యాయురాలు

## మహేశ్వరి పోస్టింగ్ పై తీవ్ర కుల వివక్షత

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు, ప్రజా సంఘాల ధ్వజం



అనంతపురం : జిల్లా విజిలెన్స్ అండ్ మాండ్ మానిటరింగ్ సభ్యుడు నెరమెట్ల ఎల్లన్న విలేకరు సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు నెలలుగా దళిత మహిళల ఉపాధ్యాయురాలు వి .మహేశ్వరి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ కు పోస్టింగ్ ఇవ్వడంలో అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు కుల వివక్షత చూపించడం దారుణం తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే అనంతపురం దగ్గరలో పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఆఫీసులో జిసీడీవోగా పనిచేసే మాతృ సంస్థకు రిపోర్ట్ చేసుకొని ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టింగ్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా దళిత మహిళ అనేటువంటి చులకన భావంతో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు కుల వివక్షత చూపుతూ దళిత మహిళను తీవ్ర మానసిక వేదన గురి చేస్తున్నాడు తనకు కావలసిన వాళ్లకు తన కులస్తులకు చట్టాలు రూల్స్ పక్కనపెట్టి పనిచేస్తూ వీరికి వర్తించని చట్టాలు దళిత మహిళలైనా మహేశ్వరి ఉపాధ్యాయురాలకు చట్టం రూల్స్ అని చెప్పి గత ఆరు నెలలుగా పోస్టింగ్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ కుల వివక్షతకు కారణమైన జిల్లా విద్యాశాఖ అధికారిపై ఎస్సీ ఎస్టీ పట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అనంతపురం జిల్లా నుండి జిల్లా విద్యాశాఖ అధికారిని బదిలీ చేయాలి దళిత మహిళల మహేశ్వరికి పోస్టింగ్ ఇవ్వకపోతే జిల్లాస్థాయి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసన తెలియజేస్తారని హెచ్చరించడం జరిగింది విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ సభ్యులు సాకే చిరంజీవి ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగుల రామాంజనేయులు మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సాకే రామతీర్థ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ రాయుడు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు వైయస్ రమేష్ ఎమ్మార్పీఎస్ సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు
## పి.వి.కే.కే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం



అనంతపురం,: నేడు అనంతపురంలోని పీ.వి.కే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో "స్కూలు, కాలేజీల బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర వివిధ కళాశాలలు, స్కూళ్లకు చెందిన బస్సు డ్రైవర్లు, క్లీనర్లు దాదాపు 200 మంది కి పైగా పాల్గొన్నారు. సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు బస్సు డ్రైవర్లు ప్రమాదాలను ఎలా నివారించాలి? వాహనాలను సురక్షితంగా నడిపే మార్గదర్శకాలు ఏమిటి? అనే అంశాలపై వివరంగా వివరించారు. ముఖ్యంగా డ్రైవర్లు పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలను వెల్లడించారు:

### బస్సు డ్రైవర్లు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:

సమయాన్ని గౌరవించాలి అనవసర వేగం పెంచకూడదు, లిమిట్‌కు లోబడి ఉండాలి. . నిద్రలేమి నివారణ రాత్రివేళ డ్రైవింగ్ చేసే వారు తగినంత విశ్రాంతి తీసుకోవాలి. మద్యం సేవించి డ్రైవింగ్ వద్దు డ్రైవింగ్ ముందు లేదా సమయంలో మద్యం సేవించడం ప్రమాదకరం. . సరైన ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సిగ్నల్స్, జేబ్రా క్రాసింగ్, నో-ఎంట్రీ జోన్ లను గౌరవించాలి. . వాహన పరిరక్షణ బ్రేకులు, టైర్లు, లైట్లు, హారన్ మొదలైనవి సరిచూడటం తప్పనిసరి. విద్యార్థులకు, ప్రయాణికులకు ప్రత్యేక శ్రద్ధ బస్సు ఆగిన తర్వాత మాత్రమే విద్యార్థులు ఎక్కేలా చూడాలి. . ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి ప్రమాద సమయంలో ఆత్మస్థైర్యంతో, వేగంగా స్పందించాలి. . సెల్‌ఫోన్ వినియోగానికి నో డ్రైవింగ్ చేస్తూ మొబైల్ వాడడం ప్రమాదకరం. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, శ్రీ బాలాజీ విద్యాసంస్థల ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ కొండారెడ్డి, ఏవో మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ డ్రైవర్ల భద్రత కేవలం వారి వ్యక్తిగత అంశం మాత్రమే కాదు, ప్రయాణికుల ప్రాణాలకు కూడ ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా డ్రైవర్లు తమ బాధ్యతలను మరింత స్పష్టంగా అర్థం చేసుకొని, రోడ్డు ప్రమాదాల నివారణలో తమ పాత్రను మెరుగుపరచగలరని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



## సైబర్ నేరాలపై వ్యాపారస్తులకు అవగాహన....



గార్లదిన్నె : గార్లదిన్నె మండల కేంద్రంలో బుధవారం సింగనమల సీఐ కౌలుట్లయ్య మరియు ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో మండలంలోని వ్యాపారస్తులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తమ వ్యాపార పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. కొందరు వ్యాపారస్తులు బహిరంగ ప్రదేశాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటానికి ముందుకు రావడం జరిగిందని అందుకు సంతోషిస్తున్నామని గార్లదిన్నె ఎస్సై గౌస్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ కౌలుట్లయ్య, ఎస్సై గౌస్ మరియు గార్లదిన్నె పోలీస్ సిబ్బంది మండలంలోని వ్యాపారస్తులు పాల్గొనడం జరిగింది.

## ఈ సేవ, పిజిఆర్ఎస్, రీసర్వే, తదితర పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, : అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నుండి బుధవారం సాయంత్రం ఈ సేవ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), ఆధార్ సీడింగ్, నేషనల్ టు రెగ్యులర్ ఖాతా, ఎఫ్ -లైన్ పిటిషన్, మ్యూటేషన్, ల్యాండ్, ఆర్ఓఆర్, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓలు, తహసిల్దార్లు, డివిజనల్ సర్వేయర్లు, ల్యాండ్ సెక్షన్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చుక్కల భూమికి సంబంధించి డి.హీరేహాల్ మండలంలో ఎక్కువ పెండింగ్ ఉందని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతపురం ఆర్డీవో దగ్గర 52 రిక్వెస్ట్ పెండింగ్ ఉన్నాయని, వచ్చే శుక్రవారం లోపు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. మెడిటేషన్ ఫర్ కరెక్షన్స్ నందు రాప్తాడు మండలం, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్స్ లో రాప్తాడు, కుందుర్పి మండలాలు, ఈ పాస్ బుక్ సర్వీస్ లో పెండింగ్లో ఉన్న ఎస్ఎల్ఓలను 24 గంటల్లో పూర్తి చేయాలన్నారు. మీసేవ ఇంటిగ్రేట్ సర్వీసెస్, లేట్ రిజిస్ట్రేషన్, జనన మరణాలకు సంబంధించి సర్టిఫికెట్స్ కు సంబంధించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ సర్వేకు సంబంధించి ఉరవకొండ మండల సర్వేయర్ 29 ఇంకా ఓపెన్ చేయలేదని, వాటిని త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని ఏడి సర్వేను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో పెండింగ్ కేసులు ఎక్కువగా బుక్కరాయసముద్రం, సింగనమల, రాప్తాడు మండలాల నుండి వస్తున్నాయని, వీటిని నాణ్యతతో పరిష్కరించే విధంగా చూడాలన్నారు. రీ సర్వేకు సంబంధించి మండల సర్వేయర్లతో పూర్తి చేసే విధంగా చూడాలని తహసీల్దార్ లను, ఎడి సర్వేను ఆదేశించారు. అలాగే రెవెన్యూ సదస్సులలో రీసర్వేకు సంబంధించి వచ్చిన అర్జీలను ఓపెన్ చేసి వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. చుక్కల భూములు, 22-ఎలపై డిస్టిక్ లెవెల్ కమిటీ నందు చర్చించి వాటిని త్వరగా పూర్తిచేసే విధంగా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులలో తాడిపత్రి నందు రీ సర్వేకు సంబంధించి దాదాపు 117 ఎమ్మార్వో దగ్గర ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆధార్ సీడింగ్ సేవకు సంబంధించి మొబైల్ నెంబర్ పట్టాదార్ ఆధార్ సీడింగ్ ఉండాలని, ఈ సేవకు సంబంధించి సచివాలయాలు, మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు. ఆధార్ సీడింగ్ సేవకు సంబంధించిన దరఖాస్తులను ఆరు రోజుల్లోపు పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత వీఆర్వో వెబ్ ల్యాండ్ లాగిన్ కి 24 గంటల తర్వాత చేరుకుంటుందని, అనంతరం వీఆర్వో లాగిన్ నుంచి రీమార్క్స్ తో తహసిల్దార్ లాగిన్ కు పంపించడం జరుగుతుందని, పరిశీలన తర్వాత తహసిల్దార్ దానిని స్వీకరించవచ్చు లేదా రిజెక్ట్ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిపిఎం ఆనంద్, ఎస్డీసి తిప్పే నాయక్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు రియజుద్దీన్, యుగేశ్వరి దేవి, వసంతలత, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పయ్యావులతో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ భేటి.

-జీడిపల్లి-పేరూరు కాలువతో పాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణంపై చర్చ.

-పేరూరు కాలువ నిర్మాణానికి 200కోట్లు, భూసేకరణకు 51కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి.

-హంద్రీనీవా కాలువ లైనింగ్ కి బదులు వెడల్పు చేయాలన్న సునీత, శ్రీరామ్.

-అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించిన పయ్యావుల.

-ముఖ్యమంత్రితో చర్చించి.. నిధులు కేటాయింపు చేస్తామని హామీ.





అనంతపురం : ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ భేటి అయ్యారు. అనంతపురంలోని పయ్యావుల నివాసానికి వెళ్లి.. పలు అంశాలపై చర్చించారు. ముందుగా ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హంద్రీ-నీవా అధికారులతో సమావేశం నిర్వహించారు. జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనుల పురోగతి గురించి చర్చించారు. భూసేకరణ, కాలువలు, పంపు హౌస్ లు, రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన నిధుల గురించి తెలుసుకున్నారు. సమగ్రమైన సమాచారంతో ఎమ్మెల్యే సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులను కలిశారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను మంత్రికి వివరించారు. జీఓ నెంబర్ 59 ప్రకారం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ వరకు 54కిలోమీటర్లు కాలువ తవ్వాల్సి ఉందన్నారు. గత ఐదేళ్లలో ఈ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. పెండింగ్ పనులు, 4 పంపు హౌస్ ల నిర్మాణాలతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్ట్ ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఇందులో భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. పేరూరు ప్రాజెక్ట్ కాలువ త్రవ్వకం కోసం చేసిన 266 ఎకరాల భూ సేకరణ పరిహారం బిల్లులు 14కోట్లు సీఎఫ్ఎంఎస్ లు అప్ లోడ్ చేశారని.. నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు. కాలువ భూ సేకరణ కోసం 51 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీఎఫ్ఎంఎస్ పోర్టల్లో భూసేకరణ, కాలువ నిర్మాణం పనుల బిల్స్ అప్లోడ్ చేయడానికి హెూల్డ్ ను తీసివేయాలన్నారు. పేరూరు కాలువ పనులు చేపట్టడానికి 2వందల కోట్ల బడ్జెట్ కేటాయించి.. నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు సంబంధించి చర్చించారు. కాలువ లైనింగ్ పనులపై రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని.. వీటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. లైనింగ్ బదులు కాలువ వెడల్పు చేయాలని రైతులు కోరుతున్నట్టు వివరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో లైనింగ్ చేయాల్సి వస్తే... కాలువ గట్లకు ఇరు వైపులా చేసి... క్రింది భాగం వదిలేయాలన్నారు. అలాగే నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో బాలికల జూనియర్ కాలేజీ మంజూరుకు ఫైనాన్సియల్ క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ చెప్పిన అన్ని అంశాలపై మంత్రి పయ్యావుల సానుకూలంగా స్పందించారు. సీఎం చంద్రబాబుతో పాటు సంబంధిత అధికారులతో వీటిపై చర్చించి త్వరలోనే సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు...

# నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్ల మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడు.

-పెన్షన్ల పంపిణీకి బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి.

-నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్ల ఇవ్వాలని ప్రజల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే శ్రీ కాలవ శ్రీనివాసులు.


-వెంటనే మంజూరు చేస్తామని మాట ఇచ్చి.. నేడు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడు. -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్.- నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపిన రాయదుర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు, నేమకల్లు గ్రామ ప్రజలు, భక్తులు.













అనంతపురం,: నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్ల మంజూరు చేసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గతేడాది నవంబర్ 30వ తేదీన బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామానికి ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అనంతరం శ్రీ నేమకల్లు ఆంజనేయ స్వామి గుడి వద్ద నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్ల ఇవ్వాలని ప్రజల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే శ్రీ కాలవ శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్ల మంజూరు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సమక్షంలో మాట ఇచ్చారు. తాజాగా ..ఇచ్చిన మాట ప్రకారం నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు మంజూరు చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశాలతో జిల్లా దేవదాయ శాఖ, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అదిశేష నాయుడు ఇందుకు సంబంధించి బొమ్మనహాల్ మండలం నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆలయ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించారు మరియు తదనుగుణంగా సిద్ధం చేసిన ప్రణాళికలు అంచనాలను రాష్ట్ర ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ కు సమర్పించడం జరిగింది. ఇందుకు సంబంధించి తాజాగా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ నుంచి సి.జి.ఎఫ్ కింద పరిపాలనా అనుమతిని ఆమోదించి నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంచనాలను కాంపిటెంట్ అథారిటీ ద్వారా సాంకేతికంగా మంజూరు చేసి నిబంధనల ప్రకారం టెండర్లు పిలవాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నేమకల్లు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి రూ.3.75 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, భక్తులు, నేమకల్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రాయదుర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వానికి హెచ్చరికగా 'ఫీజు పోరు'.

వైఎస్ జగన్ పాలనలో విద్యారంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు చేశాం

-2019 నాటికి రూ.1780 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయి పెట్టిన చంద్రబాబు

మేం రాజకీయ కోణంలో చూడకుండా బకాయిలు చెల్లించాం

8 నెలలుగా విద్యార్థుల ఫీజులు చెల్లించని కూటమి ప్రభుత్వం

ఫీజుల కోసం ఇబ్బంది పెడుతున్న కళాశాల యజమాన్యాలు.

విద్యార్థులకు తోడుగా ఫిబ్రవరి 5న అనంతపురంలో ర్యాలీ

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ.



అనంతపురం,: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థుల ఫీజులు చెల్లించడం లేదని, వారికి అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వానికి హెచ్చరికగా ఫిబ్రవరి 5వ తేదీన అనంతపురంలో 'ఫీజుపోరు' చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పేదరికం అనేది ఉన్నత చదువులకు అడ్డంకి కాకూడదన్న ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం వల్ల ఎంతో మంది పేదలు ఇంజనీరింగ్, మెడిసిన్ అభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మ ఒడి పథకం అమలు చేశారన్నారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారి కోసం విద్యాదీవెన, వసతిదీవెన పథకాలు తెచ్చారని చెప్పారు. ఐదేళ్ల జగన్ పాలనలో విద్యారంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2019లో వైఎస్ జగన్ సీఎం అయ్యేనాటికి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్లు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. ఆ బకాయిలను రాజకీయ కోణంలో చూడకుండా చెల్లించిన ఘనత వైఎస్ జగన్‌దని తెలిపారు. ఏ ప్రభుత్వాలు మారినా కొన్ని పథకాలకు సంబంధించి బకాయిలు ఉంటాయని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గత ఏడాది మార్చిలోనే రూ.708 కోట్లు విడుదల చేశామని, కానీ అదే సమయంలోనే ఎన్నికల కోడ్ రావడంతో చెల్లింపుల ప్రక్రియ నిలినిపోయిందన్నారు. పోలింగ్ తర్వాత కొందరి ఖాతాల్లో జమ అయ్యిందని, అంతలో కూటమి అధికారంలోకి రావడంతో హఠాత్తుగా చెల్లింపులు ఆగిపోయాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతోందని, త్వరలోనే అకడమిక్ ఇయర్ కూడా ముగుస్తుందన్నారు. ఇప్పటికే చాలా చోట్ల ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రూ.700 కోట్లు విడుదల చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. దీని వల్ల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఫీజు చెల్లిస్తేనే పరీక్షలకు కూర్చొబెడతామని అంటున్నారని... ఇప్పటికే ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల కోసం ఎదురుచూస్తున్న వారు, ఉద్యోగాలకు ఎంపికైన వారు కూడా సర్టిఫికెట్ల కోసం ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రీవెన్స్‌లలో విద్యార్థులు వినతిపత్రాలు అందిస్తున్నారన్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 11 సీట్లే వచ్చినా బలమైన ప్రతిపక్షంగా ప్రజల తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. అధికారం మాత్రమే పరమావధిగా చేసుకుని వెళ్లే పార్టీ వైసీపీ కాదని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతు సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపుపై ఆందోళన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3900 కోట్లు చెల్లించాలని, ఇదే డిమాండ్‌తో ఫిబ్రవరి 5వ తేదీన అనంతపురంలో ఫీజు పోరు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని, ఎవరూ ఆందోళన చెందొద్దని కోరారు.

### సూపర్ సిక్స్ హామీల అమలుకు ఉద్యమిస్తాం

సూపర్ సిక్స్ హామీల అమలు కోసం ప్రభుత్వం మెడలు వంచడానికి ఉద్యమిస్తామని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక పింఛన్లు మాత్రమే అందిస్తున్నారని, అందులోనూ కోతలకు సిద్ధమవుతున్నారని మండిపడ్డారు. ఆర్థిక సమస్యలు అంటూ సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినప్పుడే అప్పటి సీఎం జగన్ ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని తాను ఇస్తున్న పథకాల కంటే ఎక్కువగా చంద్రబాబు సంక్షేమ పథకాలను ఇవ్వలేరని చెప్పారని తెలిపారు. కానీ 14 ఏళ్లు సీఎంగా, ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పని చేసిన చంద్రబాబుతో పాటు బీజేపీ నేతలు, పవన్ కళ్యాణ్‌లు 'మేమున్నాం.. సూపర్ సిక్స్ అమలు చేస్తాం' అంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారని తెలిపారు. ఆ నాడు జగన్ అప్పులు చేశారని చెబుతూనే సంపద సృష్టించి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామంటూ చంద్రబాబు అన్నారన్నారు. ఎంతో అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు.. తీరా ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సాకే చంద్రశేఖర్, ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, ఓబిరెడ్డి, సైఫుల్లా బేగ్, నరసింహులు, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## బుచ్చిబాబు ప్లాన్ ఎలా ఉందంటే..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 16 షూటింగ్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 16 షూటింగ్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి ప్రతి అప్డేట్ కూడా సినీప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా చరణ్ కెరీర్‌లో మరో బిగ్ హిట్ గా నిలవనుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ దశలోనే సినిమాపై భారీ హైప్ క్రియేట్ కాగా, రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచీ మరింత ఉత్కంఠ రేపుతోంది. బడా ప్రాజెక్టులో ఇద్దరు ఫిక్స్.. అసలు ప్లాన్ ఏంటంటే.. లేటెస్ట్ సమాచారం ప్రకారం, ఈరోజు రాత్రి %=జ%16 షూటింగ్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. బృందం నైట్ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. ఇప్పటికే కొన్ని అద్భుతమైన లోకేషన్లలో షూట్ చేశారు, ఇప్పుడు మరింత వేగంగా షూటింగ్‌ను పూర్తి చేయాలని బుచ్చిబాబు టీమ్ సంకల్పించింది. ముఖ్యంగా ఈ సినిమాలో చరణ్ కొత్త లుక్, కథన తీరుపై చాలా ఆసక్తికరమైన అంచనాలు ఉన్నాయి. దర్శకుడు బుచ్చిబాబు తన గత సినిమా ఉప్పెనతో అద్భుతమైన ఎమోషనల్ కనెక్షన్ చూపించిన విషయం తెలిసిందే. ఇక %=జ%16 కోసం మరింత గొప్ప స్క్రిప్ట్ సిద్ధం చేశాడని సమాచారం. సినిమాకు సంబంధించిన వర్క్ మొత్తం కూడా ఆగస్టు లోపు పూర్తిగా ఫినిష్ చేసి, సినిమాను దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మహేష్ 29.. వరదరాజ మన్నార్ ఏమన్నాడు..? ఈ ప్రాజెక్ట్ మీద చరణ్ కూడా చాలా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాల షూటింగ్ పూర్తవడానికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే ముందుగా ఫిక్స్ చేసిన ప్లాన్ ప్రకారం షెడ్యూల్స్ కు ఎటువంటి ఆటంకం లేకుండా షూటింగ్ జరగాలనే నిశ్చయంతో టీమ్ పని చేస్తోంది. ఇప్పటి వరకు వచ్చిన అప్డేట్స్ చూస్తుంటే, సినిమా అందరి అంచనాలను మించిపోతుందని అంటున్నారు. ఇప్పటికే మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ 3 ట్యూన్స్ ఇచ్చినట్లు సమాచారం. రెహమాన్ స్టైలిష్ మ్యూజిక్, గ్రాండ్ విజువల్స్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తాయనే నమ్మకంతో చిత్రబృందం ముందుకు వెళ్తోంది. సినిమా కథ కూడా పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సమాచారం. చరణ్ కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీ అవుతుందని, కథలో మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ డ్రామా సమపాళ్లలో ఉంటాయని అంటున్నారు. - 'కండోమ్ యాడ్స్ కు జాన్వీ బెస్ట్ ఛాయిస్!' ఇది రామ్ చరణ్ కోసం ఎంతో స్పెషల్ ప్రాజెక్ట్ అనే విషయం తెలిసిందే. తర్వాత ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ అన్నీ అత్యున్నత ప్రమాణాలతో ఉంటుండటంతో అభిమానులు కూడా భారీ అంచనాలు పెంచుకున్నారు. ఈ సారి దీపావళికి బాక్సాఫీస్ దగ్గర మాస్ దుమ్ములేపే సినిమా ఇదే కానుంది. షూటింగ్ వేగంగా సాగుతోన్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని అప్డేట్స్ వెలువడే అవకాశముంది. మరి బుచ్చిబాబు టీమ్ సినిమాను అనుకున్న ప్లాన్ ప్రకారం విడుదల చేస్తుందో లేదో చూడాలి.

## ఆ రెండు ఛానల్ ని మాత్రమే విమర్శించాను..!

**- మిగతా చానళ్లు,పత్రికలన్ని నా మిత్రులే....**

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..**



గుంతకల్లు,: గుంతకల్లు : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుదవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... తాను ఒకటి రెండు చానళ్లకు వ్యతిరేకమని ఇతర చానళ్లు తనకు వ్యతిరేకం కాదని అందరూ మిత్రులే అని అన్నారు. పేదల ఇంటి స్థలాల పరిశీలనలో భాగంగా దోనిముక్కల రోడ్డులో పేదల ఇళ్లను పరిశీలించమన్నారు. రెండు చానల్లు మినహా మరేఇతర పత్రిక సోదరులు తనకు శత్రుత్వం లేదన్నారు. విలేఖరులందరూ తన కుటుంబ సభ్యులని, మిత్రులే అన్నారు. దోనిముక్కల రోడ్డులో పేదల స్థలాలను వైసిపి నాయకులు లాక్కున్నారని బాధితులు తనకు ఫిర్యాదు చేశారన్నారు. అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు అందజేస్తామన్నారు. గుంతకల్లుకు 400 ఇండ్లు మంజూరు అయ్యాయని వాటి నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో గుమ్మనూరు నారాయణస్వామి ,జడ్పిటిసి కదిరప్ప టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప,చాయాపురం చంద్ర, నందీశ్వర్, ప్రభాకర్, ఆనంద్ రెడ్డి,పత్తిహిమబిందు పాల్గొన్నారు.

## పొదుపు చేయండి ధీమాగా జీవించండి

- చేయూత పొదుపు సంఘ వ్యవస్థాపకులు నీలా రవీందర్



ఆత్మకూరు, : ఆత్మకూరు / పొదుపు చేయండి ధీమాగా ఉండండి అని చేయూత పురుషుల పరస్పర సహకార సంఘ వ్యవస్థాపకులు నీల రవీందర్ పిలుపునిచ్చారు. చేయూత పురుషుల పొదుపు సంఘం ద్వితీయ వార్షిక మహాసభ హౌజుబుజుర్గు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో బుధవారం సంఘ అధ్యక్షులు నీల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు హాజరైన సంఘ సభ్యులందరికీ లెక్కలతో కూడిన వ్రాతపూర్వకమైనటువంటి వివరాలు అందరికీ అందించి చదివి వినిపించి ఆమోదం పొందడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు రవీందర్ మాట్లాడుతూ 2022 నవంబర్లో ఏర్పడినటువంటి సంఘం ఇప్పటివరకు 300 మందితో పది లక్షల రూపాయలు నిధులు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి పౌరునికి సంఘంలో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని సభ్యత్వం పొందినటువంటి సభ్యులు వారి కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం కోసం సంఘం నుండి అప్పులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు సక్రమంగా తన యొక్క అప్పును పొదుపును ప్రతినెల సక్రమంగా చెల్లించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. 26 నెలలక్రితంఏర్పడిన సంఘము నిధులు 10 లక్షల రూపాయలు సమకూరినయని, ఈ సంవత్సరం 117 మందికి పదిహేను లక్షల రూపాయల అప్పులు ఇచ్చి అవసరాలు తీర్చడం జరిగిందని, రెండు లక్షల రూపాయలు సంఘానికి ఆదాయం రావటం జరిగినదని తెలిపారు. ప్రతి సభ్యునికి బోనస్ రూపంలో తిరిగి వారి ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో సభ్యత్వాన్ని పెంచి అప్పు అర్హత కూడా పెంచి వారి కుటుంబ అవసరాలు తీర్చే విధంగా ఈ సంఘం తోడ్పాటిస్తుందని. మృతి చెందిన సభ్యుల కుటుంబాల మీద భారం పడకుండా ఇన్సూరెన్స్ పరంగా కూడా అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక సీఐ ఆర్ సంతోష్ హాజరై మాట్లాడుతూ 600 మందితో సంఘం ఏర్పాటు చేసి దాదాపు 45 లక్షల నిధులతో ఇలాంటి షూరిటి లేకుండా సభ్యులకు అప్పులు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సంఘ అధ్యక్షులకు పాలకవర్గానికి సభ్యులకు అభినందించారు. సంఘం ఇలాగే కొనసాగి గ్రామ ప్రజలంతా ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అతిథులుగా నేరేడుపల్లి సంఘ అధ్యక్షులు ప్రభాకర్ ,ఘణకులు పూర్ణ చందర్ ,సంఘ ఉపాధ్యక్షులు బొడిగ రాంబాబు, సంఘ పాలకవర్గ సభ్యులు సయ్యద్ మౌల, సయ్యద్ కరీం. సయ్యద్ మౌలా, గుండెబోయిన రాజు, నీలం కుమార్, షేక్ హుస్సేన్, దుప్పటి శంకర్. షేక్ అఫ్జల్, సంఘ సభ్యులు 250 మంది పాల్గొన్నారు.

# ఖాకీ చొక్కాలు తీసేసి పచ్చ చొక్కాలు వేసుకోండి

అనంతపురం జిల్లాలో క్షీణించిన లా అండర్ ఆర్డర్

గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో పరిస్థితి

ఏమీ చేయలేని స్థితిలో కలెక్టర్, ఎస్పీ, డీఐజీ

అధికారమే ఆయుధంగా టీడీపీ నేతల తీరు

పోలీస్‌స్టేషన్లలోనూ బాధితులకు జరగని న్యాయం

ఊర్లు విడిచివెళ్లాలని పోలీసులే చెప్పడం ఏంటి?

ప్రజాప్రతినిధుల పర్మిషన్‌తో ఊర్లకు వెళ్లాలా?

అధికార పార్టీ నేతలకు పోలీసుల వత్తాసు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత మండిపాటు% పరిస్థితిలో మార్పురాకుంటే ప్రజాస్వామ్య పోరాటం తప్పదని హెచ్చరిక



అనంతపురం,: అనంతపురం జిల్లాలో లా అండర్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. "ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వాళ్లు నియోజకవర్గానికి పోతానంటే పోనీయరు.. ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వెళితే రివర్స్ కేసులు పెడతారు.. పోలీస్‌స్టేషన్లలోనే కొడతారు.. మీడియాలో కథనాలు వస్తే రైలు పట్టాలపై పడుకోబెడతామని బహిరంగంగా వార్నింగ్ ఇస్తారు" అంటూ వ్యాఖ్యానించారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లాడుతూ " కూటమి అధికారంలోకి వచ్చాక అనంతపురం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులు ఉన్నాయి. పోలీసు, రెవెన్యూ శాఖలు నిర్వీర్యం అయ్యాయి. కలెక్టర్, ఎస్పీ, డీఐజీలు చేతగాని వాళ్లలా ఏమీ చేయలేని పరిస్థితిలోకి వెళ్లారు. మేం నిమిత్తమాత్రులం అని వాళ్లు చెప్పకనే వారి చర్యల ద్వారా అర్థమవుతోంది. అధికారం అనే ఆయుధంతో టీడీపీ నాయకులు ముందుకెళ్తున్నారు. మేం ఏది చెప్తే అదే శాసనం అంటూ వ్యవహరిస్తున్నారు. వాళ్లను పోలీసులు కంట్రోల్ చేయలేకపోతున్నారు. జిల్లా కేంద్రంలో తరచూ ఏదో ఒక ఘటన జరుగుతోంది. మేం ముందు నుంచి హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఆస్తులు అమ్మాలన్నా.. కొనాలన్నా.. చివరకు అన్నదమ్ముల ఆస్తులు భాగాలు పంచుకోవాలన్నా టీడీపీ నేతల పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. జిల్లాలో పరిస్థితులను గతంలో కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోతోంది. ఫలానా వ్యక్తి మేం చెబితేనే గ్రామాల్లో ఉండాలనే పరిస్థితిని టీడీపీ నాయకులు తెచ్చారు. వాళ్లు ఉండమంటే ఉండాలి.. లేదంటే లేదా? అన్యాయం జరిగి పోలీస్‌స్టేషన్లకు వెళితే కేసులు రిజిస్టర్ కావడంలేదు. ఒక వేళ చేసినా టీడీపీ నాయకులను కూడా పోలీసులే పిలిపించుకుని కౌంటర్ కేసులు పెట్టిస్తున్నారు. పోలీసులు బాధితులపై నాన్‌బెయిలబుల్ కేసులు.. టీడీపీ వాళ్లపై బెయిలబుల్ సెక్షన్లు పెడుతున్నారు. డీఎస్పీ, సీఐ స్థాయి వ్యక్తులే కొద్ది రోజులు ఊరు విడిచివెళ్లాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు చెప్పే పరిస్థితి జిల్లాలో ఉంది. చివరకు అధికార పార్టీ నేతలకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురించినా, ప్రసారం చేసినా రైలు పట్టాలపై పడుకోబెడతామని హెచ్చరిస్తున్నారు. అయినా పోలీసులు చేతగాని దద్దమ్మల మాదిరిగా కళ్లు, చెవులు మూసుకున్నారు. జిల్లా కేంద్రంలో కానిస్టేబుళ్లే ప్రజలపై దాడులు చేస్తున్నారు. బెదిరింపులకు దిగుతున్నారు. గుంతకల్లు మండలంలోని చింతలాంపల్లిలో ఇటీవల స్థల వివాదం జరిగింది. గతంలో దాడులు జరిగాక బాధితులు అనంతపురంలో చికిత్స తీసుకున్నారు. ఆ తర్వాత కౌంటర్ కేసులు పడ్డాయి. రెండ్రోజుల క్రితం మళ్లీ గొడవ జరిగింది. దెబ్బలు తిని ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కు వెళితే అక్కడి కానిస్టేబుల్ కిశోర్, జాఫర్‌లు బాధితుడి దుస్తులు తొలగించి డ్రాయర్‌పై నిలబెట్టి ఇష్టారాజ్యంగా కొట్టారు. అతడు భయంతో పరుగుతీసి రోడ్డు మీదకు వచ్చాడు. ఆ తర్వాత వైసీపీ నాయకులు వెళ్లి మాట్లాడితే వారిపై కూడా దుర్భాషలాడారు. ఇంత జరుగుతుంటే ఎస్పీ, డీఐజీ ఏం చేస్తున్నారు? పోలీసులకు మీరు బాస్‌లా? లేక ఆ నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులా? పోలీసులకు అధికార పార్టీ నేతలపై అంత మోజుంటే ఖాకీ బట్టలు తీసేసి పచ్చ చొక్కాలు వేసుకోండి. ఐపీఎస్‌లు చట్టానికి అనుగుణంగా పని చేయండి. అధికార పార్టీ నేతలు భయభ్రాంతులకు గురి చేస్తుంటే మీరు విననట్టు.. మీ నోళ్లు మూగబోయినట్లు.. మీ చేతులు కట్టేసినట్లు ఎందుకున్నారు? ప్రజాస్వామ్యంపై మాకు నమ్మకం ఉంది. మళ్లీ అధికారంలోకి వస్తే కథ చూస్తామని అందరిలా చెప్పలేను. అధికారం ఉన్నా, లేకపోయినా అందరికీ సమానమైన హక్కులు ఉంటాయి. రాజ్యాంగ రక్షణ ఉంటుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తాం. శాంతిభద్రతల విషయంలో పరిస్థితి ఇలాగే ఉంటే మీ కార్యాలయాల వద్దకే వచ్చి మీ బాధ్యతను గుర్తు చేస్తాం" అని అనంత స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సాకే చంద్రశేఖర్, ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, ఓబిరెడ్డి, సైఫుల్లా బేగ్, నరసింహులు, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# జగన్ జమానాలో రూ. 10 లక్షల కోట్ల అప్పు

ఇప్పుడు ఏడాదికి రూ. 71 వేల

కోట్ల అసలు, వడ్డీ చెల్లిపు భారం

గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయెంబర్స్మెంట్ లాంటి జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు రూ. 22 వేల కోట్లు చంద్రబాబు చెల్లించారు

ఇంకా జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు

రూ. 1.40 లక్షల కోట్లు ఉన్నాయి

ఇలా ఈ స్థాయిలో గత ప్రభుత్వాలు బకాయిలు పెట్టలేదు

ది అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు

యాదవ్, లిశింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ




శింగనమల నియోజకవర్గం, : జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి, ఇస్తానుసారం అప్పులు చేసుకుంటూ రూ. 10 లక్షల కోట్లకుపైగా అప్పులను రాష్ట్రం పై గుదిబండల వేసి వెళ్లాడని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లు జిల్లా పార్టీ కార్యాలయంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింది. ఇప్పుడు అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడింది. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలి. ఇలాంటివి ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికి గుదిబండలా మారింది.

జగన్ పెట్టిన బకాయిలు ఇంకా కొన్ని...

. డిగ్రీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు - రూ. 2,832 కోట్లు ఫీజు రీయంబర్స్ మెంట్ - రూ. 450 కోట్లు లి చిక్కిలు, కోడిగుడ్లకు - రూ. 256 కోట్లు లి వసతి దీవెన - రూ. 969 కోట్లు . ఆరోగ్య శ్రీ బకాయిలు - రూ.1800 కోట్లు . ధాన్యం బకాయిలు - రూ.1600 కోట్లు . ఉద్యోగులకు బకాయిలు - రూ. 20,000 కోట్లు . ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు - రూ. 19,000 కోట్లు

6. గృహ నిర్మాణం బకాయిలు - రూ. 7,800 కోట్లు . ఉపాధి హామీ బకాయిలు - రూ.2,100 కోట్లు ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నవి. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. ముఖ్యంగా జగన్ రెడ్డి విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19,871.35 కోట్లు చేసి రికార్డులు సృష్టించాడు. జగన్ రెడ్డి కుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లు లి గత అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. లి భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్కు అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు. లి ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారు. లి చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు జగన్ రెడ్డి మ అరియు వైసీపీ నాయకులు పాల్పడ్డారు అన్నారు.

## ఒక్క రిలీజ్ కూడా కాలేదు.. చేతిలో మరో మూడు

## సినిమాలు అయితే ఎవరికైనా సరే మొదటి సినిమా రిలీజై,



ఆ సినిమా విజయం సాధిస్తే తర్వాత వరుసపెట్టి అవకాశాలొస్తాయి కానీ ఆకాంక్ష శర్మకు మాత్రం మొదటి సినిమా ఇంకా రిలీజ్ కూడా కాకుండానే అవకాశాలు క్యూ కడుతున్నాయి. 2025 7:మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లైలా సినిమాతో ఆకాంక్ష శర్మ అనే కొత్త భామ హీరోయిన్ గా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను మొదలుపెట్టిన ఆకాంక్ష తర్వాత మ్యూజిక్ వీడియోల ద్వారా బాగా పాపులరైంది. ఆకాంక్ష హీరోయిన్ గా తెరకెక్కిన లైలా సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. / అయితే ఎవరికైనా సరే మొదటి సినిమా రిలీజై, ఆ సినిమా విజయం సాధిస్తే తర్వాత వరుసపెట్టి అవకాశాలొస్తాయి కానీ ఆకాంక్ష శర్మకు మాత్రం మొదటి సినిమా ఇంకా రిలీజ్ కూడా కాకుండానే అవకాశాలు క్యూ కడుతున్నాయి. అమ్మడి చేతిలో ఆల్రెడీ నాలుగు సినిమాలున్నాయి. ఆ నాలుగు సినిమాల్లో మొదట రిలీజయ్యేది విశ్వక్ తో చేసిన లైలానే. - మహేష్ 29.. వరదరాజ మన్నార్ ఏమన్నాడు..? లైలా ముందు రిలీజవుతుంది కాబట్టి ఆకాంక్ష డెబ్యూ మూవీ అదే అవుతుంది. లైలా రిలీజయ్యాక ఒక్కోదానికి కాస్త గ్యాప్ లోనే ఆకాంక్ష నటించిన మరో మూడు సినిమాలు రిలీజ్ కానున్నాయి. వాస్తవానికి అమ్మడు తెలుగు సినిమా ఒప్పుకోకముందో బాలీవుడ్ లో మూడు క్రేజీ ప్రాజెక్టుల్లో అవకాశాలు అందుకుని అవి ఆల్మోస్ట్ పూర్తి చేసింది. అందులో ఓ మూవీ సునీల్ శెట్టి, వివేక్ ఒబెరాయ్ నటిస్తున్న కేసరి వీర్. పీరియాడిక్ మూవీగా రూపొందుతున్న ఈ సినిమాలో ఆకాంక్షకు కీలక పాత్ర దక్కినట్టు సమాచారం. మరోవైపు మిలర్ జవేరీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తేరా యార్ హూ మై అనే సినిమాలో కూడా ఆకాంక్ష నటిస్తోంది. అమన్ ఇంద్ర కుమార్ హీరోగా నటిస్తున్న ఈ సినిమానే ఆకాంక్ష అన్నింటికంటే ముందుగా సైన్ చేసిన సినిమా. 'కండోమ్ యాడ్స్ కు జాన్వీ బెస్ట్ ఛాయిస్!' తేరా యార్ హూ మై లో ఆకాంక్ష కు ఇంప్రెస్ అయిన డైరెక్టర్ మిలప్, తన దర్శకత్వంలో రానున్న మరో సినిమాలో కూడా ఆకాంక్షకు అవకాశమిచ్చాడు. ఏదేమైనా నటించిన ఒక్క సినిమా కూడా రిలీజ్ కాకుండానే మూడు సినిమాల్లో ఛాన్సులందుకోవడమంటే అమ్మడి లక్ మామూలుగా లేదు. లైలా రిలీజ్ తర్వాత టాలీవుడ్ నుంచి కూడా మరిన్ని అవకాశాలొచ్చే వీలుంది. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన లైలా సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించాడు. లియోన్ జేమ్స్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి రీసెంట్ గా రిలీజైన ఓ సాంగ్ లో ఆకాంక్ష తన శరీర అందాలను ఓ రేంజ్ లో ఆరబోసింది. యాక్షన్ కామెడీగా రూపొందిన ఈ సినిమా ప్రతీ ఒక్కరినీ తప్పకుండా అలరిస్తుందని లైలా చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com